


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

సంపుటి : 14 | సంచిక :82 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : మహేష్ యాదవ్ | 22-03-2026 | పేజీలు :12 | వెల :03/-


## ధోనిపైనే చెన్నై సూపర్ కింగ్స్ ఆశలు



# భారతీయ రైల్వేలో సరికొత్త శకం



దేశంలో వందవ వందే భారత్ మైలురాయి. స్లీపర్ వెర్షన్ సిద్ధం బుల్లెట్ రైలు ట్రాక్ పనుల్లో వేగం . 2027లో తొలి ప్రయాణం ఖరారు. 'కవచ్ 4.0'తో రైలు ప్రమాదాలకు చెక్. 1300 కిలోమీటర్లకు విస్తరణ భారతీయ రైల్వే ముఖచిత్రం వేగంగా మారుతోంది. మేక్ ఇన్ ఇండియాలో భాగంగా తయారైన వందే భారత్ రైళ్ల సంఖ్య ఇప్పటికే 100 దాటి మైలురాయిని చేరుకుంది. 2026 ప్రారంభంలోనే హౌరా నుండి గౌహతి (కామాఖ్య) మధ్య దేశంలోనే మొట్టమొదటి వందే భారత్ స్లీపర్ రైలును ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా సుమారు 164 వందే భారత్ సర్వీసులు అందుబాటులోకి వచ్చాయి. ఈ రైళ్లు కేవలం వేగాన్నే కాకుండా, విమాన స్థాయి సౌకర్యాలను సామాన్య ప్రయాణీకులకు అందిస్తున్నాయి. రాబోయే కాలంలో 800 వందే భారత్ రైళ్లను పట్టాలెక్కించాలని రైల్వే శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. దేశంలోనే మొట్టమొదటి హైస్పీడ్ రైలు బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు పనులు ఇప్పుడు కీలక దశకు చేరుకున్నాయి. ముంబై - అహ్మదాబాద్ మధ్య 508 కిలోమీటర్ల పొడవైన ఈ కారిడార్‌లో సూరత్ నుండి వాపి మధ్య 97 కిలోమీటర్ల తొలి దశను ఆగస్టు 2027 నాటికి ప్రారంభించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఇప్పటికే గుజరాత్ విభాగంలో 17 నదులపై వంతెనల నిర్మాణం పూర్తయింది. ఈ ప్రాజెక్టు కోసం స్వదేశీ సాంకేతికతతో తయారవుతున్న 'దీ28' బుల్లెట్ రైలు సెట్లు 2026 నాటికే సిద్ధం కానున్నాయి. సముద్రం లోపల 21 కిలోమీటర్ల పొడవైన టన్నెల్ పనులు కూడా మహారాష్ట్రలో శరవేగంగా జరుగుతున్నాయి.ప్రయాణీకుల భద్రత విషయంలో రాజీ పడకుండా భారతీయ రైల్వే 'కవచ్ 4.0' వెర్షన్‌ను వేగంగా అమలు చేస్తోంది. ఇది స్వదేశీ ఆటోమేటిక్ ట్రైన్ ప్రొటెక్షన్ సిస్టమ్, ఇది ఒకే ట్రాక్‌పై రెండు రైళ్లు ఎదురెదురుగా వచ్చినప్పుడు ఆటోమేటిక్‌గా బ్రేకులు వేసి ప్రమాదాలను నివారిస్తుంది. జనవరి 2026 నాటికి ఈ వ్యవస్థను 1,300 కంటే ఎక్కువ రూట్ కిలోమీటర్లకు విస్తరించారు. ముఖ్యంగా ఢిల్లీ-ముంబై, ఢిల్లీ-హౌరా వంటి రద్దీ మార్గాల్లో దీనిని ఏర్పాటు చేస్తున్నారు. ఈ సాంకేతికత వల్ల రైలు ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గుతుందని రైల్వే నిపుణులు భావిస్తున్నారు. రైల్వే స్టేషన్ల ఆధునీకరణలో భాగంగా 'అమృత్ భారత్' పథకం కింద 1,300 కంటే ఎక్కువ స్టేషన్లను ప్రపంచ స్థాయి సౌకర్యాలతో తీర్చిదిద్దుతున్నారు. డిజిటల్ టికెటింగ్, స్టేషన్లలో వై-ఫై, అధునాతన వెయిటింగ్ హాళ్లు వంటివి ప్రయాణీకులకు కొత్త అనుభూతిని ఇస్తున్నాయి.

# ఆధునిక ల్యాబ్‌తో కల్తీకి చెక్

## తిరుమలలో ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్ ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు



టిటిడి ఉన్నతాధికారులతో సమీక్ష. తిరుమలలో ఏర్పాటు చేసిన ఆధునిక ల్యాబ్‌తో కల్తీకి చెక్ పడుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. ప్రసాదాల తయారీలో వాడే నెయ్యి, ఇతర ముడి పదార్థాల నాణ్యతను పరీక్షించేందుకు, యాత్రికులకు అత్యాధునిక ఫుడ్ సేఫ్టీ ప్రమాణాలను తీసుకొచ్చేందుకు తిరుమలలో ఏర్పాటు చేసిన ఎఫ్ఎస్ఎస్ఎఐ ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్‌ను శనివారం ఆయన ప్రారంభించారు. తిరుమలలోని వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన ఎఐ ఆధారిత ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌ను పరిశీలించారు. అక్కడే టిటిడి ఉన్నతాధికారులతో చంద్రబాబు సమీక్షించారు. ఇటువంటి క్షేత్రాల్లో దేశంలోని తొలిసారిగా ఏర్పాటు చేసిన ఈ ల్యాబ్ దాదాపు 12 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో రూ.25 కోట్ల వ్యయంతో నిర్మించారు. రూ.10 కోట్ల విలువైన అత్యాధునిక పరికరాలు ఉన్నాయి. ఒకే నమూనాపై 50కుపైగా పరీక్షలు నిర్వహించే సామర్థ్యం ఈ ల్యాబ్‌కు ఉంది. నిర్ధారించడంతోపాటు ముడిసరుకుల్లో కల్తీని గుర్తించి, యాత్రికులకు ఉత్తమ ప్రమాణాల ప్రసాదాలు అందేలా ఈ ల్యాబ్ కీలక పాత్ర పోషించనుందని అధికారులు ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ కల్తీకి ఏ మాత్రమూ ఆస్కారం ఉండకూడదని అధికారులను ఆదేశించారు. తాను స్వయంగా యాత్రికులను కలిసినప్పుడు వారు ప్రసాదం నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారని తెలిపారు. ఆ నమ్మకాన్ని నిరంతరం కాపాడాలని ఆదేశించారు. క్యూలైన్లలో సామాన్య యాత్రికులు పడుతున్న ఇబ్బందులను తొలగించేందుకు ఎఐ టెక్నాలజీని పూర్తి స్థాయిలో వినియోగించాలని సూచించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి క్షేత్రమైన తిరుమల పవిత్రతను కాపాడుతూ యాత్రికుల మనోభావాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ సేవలందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. యాత్రికుల విశ్వాసాన్ని చూరగొనేలా సాంకేతికతను జోడించి అత్యున్నత ప్రమాణాలతో కూడిన సేవలందించాలని అధికారులను దిశానిర్దేశం చేశారు. లడ్డూ ప్రసాదం నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడొద్దని ఆదేశించారు. తిరుమల కొండపై శ్రీవారి సేవకుల సేవలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలన్నారు. టిటిడి ఆధ్వర్యాన ఐదు వేల ఆలయాల నిర్మాణాలపై దృష్టి సారించాలని ఆదేశించారు.

# గ్లోబల్ డెస్టినేషన్‌గా ఉత్తరాంధ్ర

## కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు




ఒకప్పుడు వెనుకబడిన ప్రాంతంగా ఉన్న ఉత్తరాంధ్ర నేడు తన బలహీనతలను బలంగా మార్చుకుంటూ అంతర్జాతీయ స్థాయి పర్యాటక, పారిశ్రామిక కేంద్రంగా రూపాంతరం చెందుతోందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. శనివారం విశాఖలోని నోవాటెల్ హోటల్‌లో సిఐఐ ఆధ్వర్యంలో నిర్వహించిన 'స్వర్ణాంధ్ర ప్రదేశ్' కాన్ఫరెన్స్‌లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రతి 50 రోజులకు ఒక కొత్త విమానాశ్రయాన్ని ప్రారంభించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. సాధారణ ప్రజలకు విమాన ప్రయాణాన్ని అందుబాటులోకి తీసుకురావడమే ప్రధాన లక్ష్యమని, ప్రయాణికులకు సౌకర్యాలు పెంచుతూ పెంపుడు జంతువులు, సంగీత పరికరాల రవాణాకు కూడా అనుమతులు కల్పించామని వివరించారు.

# ఇరాన్ అణు కేంద్రంపై ఇజ్రాయిల్ దాడి



టెహరాన్, బీరుట్ నగరాలపై ఉధృత దాడులు. ఇరాన్‌లోని నటాంజ్ అణు కేంద్రంపై శనివారం దాడి జరిగింది. అధికార ఇరాన్ వార్త సంస్థ కూడా ఈ దాడిని ధృవీకరించింది. అయితే అణు ధార్మికత ముప్పు లేదని వెల్లడించింది. ఈ దాడులను ఇరాన్ తీవ్రంగా ఖండించింది. శనివారం తెల్లవారుజామున టెహరాన్‌పై భారీగా వైమానిక దాడులు కొనసాగాయని స్థానిక ప్రజలు తెలిపారు. తక్షణ కాల్పుల విరమణ మాత్రమే కాకుండా, యుద్ధాన్ని శాశ్వతంగా, సంపూర్ణంగా, సమగ్రంగా ముగించడానికి చర్యలు తీసుకోవాలని ఇరాన్ విదేశాంగ మంత్రి అరగ్చి పేర్కొన్నారు. టెహరాన్, బీరుట్ నగరాలపై శనివారం ఇజ్రాయిల్ భీకరంగా దాడులు కొనసాగించింది. గత మూడు వారాలుగా సాగుతున్న ఈ దాడుల్లో ఇప్పటివరకు 2వేలమందికి పైగా మరణించారు. కేవలం లెబనాన్‌లోనే వెయ్యిమందికి పైగా మృతి చెందారు.

# ఇరాన్ అధ్యక్షుడికి మోడీ ఫోన్



న్యూఢిల్లీ : పశ్చిమాసియా యుద్ధంతో రగులుతున్న వేళ..ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్‌కు శనివారం ప్రధాని నరేంద్ర మోడీ ఫోన్ చేసి మాట్లాడారు. ఈద్, నౌరుజ్ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ పండుగ పశ్చిమాసియాలో శాంతి సుస్థిరతలను, సంక్షేమాన్ని తీసుకురావాలని ఆకాంక్షించారు. పశ్చిమాసియాలో కీలకమైన మౌలిక వసతులపై జరుగుతున్న దాడులను ప్రధాని మోడీ ఖండించారు. ఈ దాడులు ప్రాంతీయ సుస్థిరతకు ముప్పుగా పరిణమిస్తున్నాయని, అంతర్జాతీయ సరఫరా చెయిన్‌లకు ఆటంకాలు కలిగిస్తున్నాయని అన్నారు. స్వేచ్ఛగా నౌకల రాకపోకలను పరిరక్షించాల్సిన ప్రాముఖ్యతను పునరుద్ఘాటించారు. నౌకా మార్గాలన్నీ భద్రంగా, సురక్షితంగా వుంచేలా చూడాలన్నారు. ఈ మేరకు మోడీ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఇరాన్‌లోని భారత జాతీయుల భద్రతకు చర్యలు తీసుకుంటున్నందుకు ఇరాన్ నాయకత్వాన్ని అభినందించారు. యుద్ధం మొదలైన తర్వాత ఇరువురు నేతలు మాట్లాడుకోవడం ఇది రెండవసారి.

# మళ్లీ 2018 మాదిరిగా నోటిఫికేషనా



దశాబ్దాలుగా విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న సహాయ అధ్యాపక పోస్టుల భర్తీ వ్యవహారం రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వానికి పెద్ద సవాలుగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. రెండు రోజుల క్రితం రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జాబ్ కేలండర్ విడుదల చేస్తూ 2018 మాదిరిగా 1500 సహాయ అధ్యాపకుల భర్తీ చేస్తున్నట్లు వెల్లడించడం, నోటిఫికేషన్ తేదీ కూడా మే 15న అంటూ ఖరారు చేయడంతో రాష్ట్రంలోని యూనివర్సిటీల్లో 2017-18లో పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఎగ్జామ్‌లో అర్హత సాధించిన 1,300 మందిలో తీవ్ర ఆందోళన నెలకొంది. తాజా జాబ్ కేలండర్‌లో పేర్కొన్నట్టు కొత్త నోటిఫికేషన్ ఇస్తే 2018లో క్వాలిఫై అయిన వారిలో ఎవరో ఒకరు కోర్టుకెళ్లే అవకాశముంది. దీంతో, మొత్తం పోస్టులను ప్రభుత్వం బ్లాక్‌లో పెట్టేయాలనే కుట్ర దాగి ఉన్నట్టు పలువురు చెప్పుకుంటున్నారు. గతంలో 2017-18 మధ్య తాము నోటిఫికేషన్, జిఒ ఇచ్చి రాయించిన పరీక్ష ఇప్పుడెందుకు చెల్లదో చంద్రబాబు సర్కారు చెప్పాల్సి ఉంటుంది. వాస్తవానికి 2024లో 'కూటమి' అధికారంలోకి వచ్చాక గతంలో పరీక్ష క్వాలిఫై అయిన అభ్యర్థులంతా ఊపిరి పీల్చుకున్నారు. తమ పోస్టులు పదిలమని సంబరపడ్డారు.

# ప్రపంచ వ్యాప్త ద్రవ్యోల్బణ సెగలే




పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధంతో ప్రపంచ వ్యాప్తంగా ద్రవ్యోల్బణం ఎగిసే అవకాశం ఉందని ఎస్‌బిఐ రీసెర్చ్ తన నివేదికలో వెల్లడించింది. యుద్ధం ఇతర ప్రాంతాలకు వ్యాపిస్తే మరింత ద్రవ్యోల్బణ అలజడకి కారణం కావచ్చని హెచ్చరించింది. పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలతో ప్రపంచ ఇంధన రంగం, వాణిజ్యం, ఆర్థిక వ్యవస్థలపై తీవ్ర ప్రభావం చూపవచ్చని నివేదిక పేర్కొంది. అయితే పశ్చిమాసియా ఘర్షణలు భారత్‌పై పెద్ద ప్రభావం చూపకపోవచ్చని తప్పుడు తడకగా రిపోర్ట్ ఉండటం గమనార్హం. బ్యారెల్ చమురు ధర 110 డాలర్లు దాటడంతో భారత ఇంధనం, రవాణపై తీవ్ర ఒత్తిడి నెలకొంది. గ్యాస్ కొరతతో అనేక కంపెనీలు మూతపడుతున్నాయి. మరోవైపు యుద్ధం ప్రభావంతో డాలర్‌తో రూపాయి మారకం విలువ రికార్డ్ కనిష్టం 94 చేరువలో నమోదయ్యింది. ఎగుమతులు పడిపోతున్నాయి. అయినప్పటికీ యుద్ధ ప్రభావం అంతంతే అంటూ ఎస్‌బిఐ నివేదిక పేర్కొనడం సంస్థ విశ్వసనీయతను దెబ్బతీస్తోంది. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు రిపోర్ట్

# అమెరికాకు నిలిచిన మసాలా ఎగుమతులు




న్యూఢిల్లీ :అమెరికా సామ్రాజ్యవాదంతో పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధోన్మాదం భారత ఎగుమతులను తీవ్ర ప్రభావితం చేస్తోంది. భారత సుగంధ ద్రవ్యాల ఎగుమతులు స్తంభించాయి. భారత్ నుండి ఏటా సుమారు 500 మిలియన్ డాలర్ల (దాదాపు రూ.4700 కోట్లు) విలువైన మసాలా దినుసులు అమెరికాకు ఎగుమతి అవుతుండగా.. ప్రస్తుత అనిశ్చితి వల్ల అక్కడి కొనుగోలుదారులు కొత్త ఆర్డర్లు ఇచ్చేందుకు వెనుకాడుతున్నారు. సాధారణంగా ప్రతి ఏటా నవంబర్ నెలలో ఎగుమతిదారులు, కొనుగోలుదా మార్గాల్లో అంతరాయం, పెరిగిన బీమా ప్రీమియంలు, యుద్ధ రిస్క్ సర్‌ఛార్జీల కారణంగా కొనుగోలుదారుల నుండి ఎటువంటి స్పందన రావడం లేదని ఎగుమతిదారులు వాపోతున్నారు.

# మహానంది మండలంలో ఘనంగా రంజాన్ వేడుకలు





**మహానంది, పల్లె వెలుగు**

మహానంది మండలంలో రంజాన్ పర్వదిన వేడుకలను ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. శనివారం గాజులపల్లెలోని ఈద్గాలో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అబ్దుల్ మన్నన్.. రంజాన్ సందేశాన్ని వినిపించి అందులోని మంచి విషయాలకు వెల్లడించారు. ప్రతివ్యక్తి దానగుణం కలిగి ఉండాలని, తనకు ఉన్నదాంట్లో దానం చేయడమే గొప్పలక్ష్యంగా భగవంతుడు పేర్కొన్నారని గుర్తుచేశారు. ముస్లింలు ఈద్ ముబారక్ అంటూ ఒకరినొకరు ఆత్మీయంగా ఆలింగనం చేసుకుని పరస్పరం పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# ఏపీలో రేషన్ షాపుల్లో మళ్ళీ కిరోసిన్ పంపిణీ

**ఏపీలో వచ్చే సోమవారం నుంచి లీటరు చొప్పున కిరోసిన్ పంపిణీ.**



**పల్లె వెలుగు అమరావతి.**

హోర్ముజ్ జలసంధి వద్ద ఉద్రిక్తతల ప్రభావంతో విశాఖపట్నానికి ఈ నెల 21వ తేదిన రావాల్సిన గ్యాస్ నౌక 26వ తేదిన చేరనున్నట్టు కేంద్రం సమాచారం ఇచ్చిందని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. అప్పటి వరకు సరఫరాలో అంతరాయం లేకుండా ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు చర్యలు తీసుకుంటున్నాయని చెప్పారు. ప్రస్తుతం గ్యాస్ కొరత నేపథ్యంలో కేంద్రం కేటాయించిన 2800 కిలో లీటర్ల కిరోసిన్ ను వచ్చే సోమవారం నుంచి రేషన్ ద్వారా గిరిజన, గ్రామీణ ప్రాంతాల్లో లీటరు చొప్పున పంపిణీ చేయనున్నట్టు తెలిపారు.

# ఈద్ పండుగ సందర్భంగా ఎస్ఆర్కే అభిమానుల సేవా కార్యక్రమం

**నంద్యాల పల్లెవెలుగు మార్చి 21:-**




పవిత్రమైన ఈద్ పండుగను పురస్కరించుకుని నంద్యాల పట్టణంలో ఎస్ఆర్కే తెలుగు అభిమానులు సేవా కార్యక్రమం నిర్వహించారు. భీమవరం రోడ్డులో ఉన్న ఈద్గా వద్ద ప్రార్థనలకు భారీగా వచ్చిన ప్రజలకు చల్లని మజ్జిగ, షర్బత్ పంపిణీ చేసి ప్రశంసలు అందుకున్నారు. ఈ కార్యక్రమం ఎస్ఆర్కే తెలుగు అభిమానుల సంఘం అధ్యక్షుడు ఫైరోజ్ ఆధ్వర్యంలో జరిగింది. ప్రముఖ హిందీ సినిమా నటుడు షారుఖ్ ఖాన్ అభిమానులు సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ప్రత్యేకంగా నిలిచింది. అభిమాన సంఘం సభ్యులు గతంలో కూడా అన్నదానం, రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ సామాజిక సేవలో ముందుంటున్నారని తెలిపారు. ఈద్ పండుగ సందర్భంగా మత భేదాలు లేకుండా అందరికీ సహాయం చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు వెల్లడించారు.

# ఆంధ్రప్రదేశ్‌లోనే అతిపెద్ద మసీదుగా 'హజ్రత్ మౌలానా యూసుఫ్ సాహెబ్' మసీదు









**రూ. 25 కోట్ల అంచనా వ్యయంతో నిర్మాణం విరాళాలు అందించాలని 'ముల్ల హుస్సేన్ సాహెబ్' పిలుపు**

**కర్నూలులో వైభవంగా రంజాన్ ప్రార్థనలు.. భక్తిశ్రద్ధలతో పాల్గొన్న ముస్లిం సోదరులు**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

కర్నూలు నగరంలోని ముజఫర్ నగర్‌లో వెలిసిన హజ్రత్ మౌలానా యూసుఫ్ సాహెబ్ రహమతుల్లాహి అలైహి (వక్ఫ్ బోర్డు) మసీదులో రంజాన్ పండుగ వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరిగాయి. ఈ పవిత్ర పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులు వేలాదిగా తరలివచ్చి ప్రత్యేక నమాజ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఫ్తి ఖలీల్ అహ్మద్ నమాజ్ చదివించి, లోక కల్యాణం కోసం ప్రత్యేక దువా చేశారు. నిర్మాణ రంగంలో సరికొత్త రికార్డు: ముల్ల హుస్సేన్ సాహెబ్ ఈ వేడుకల్లో ప్రధాన ఆకర్షణగా నిలిచిన మసీదు కమిటీ ప్రధాన కార్యదర్శి ముల్ల హుస్సేన్ సాహెబ్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ మసీదు నిర్మాణ విశేషాలను వివరించారు. "2021లో ప్రారంభమైన ఈ మసీదు నిర్మాణ పనులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక కేంద్రంగా రూపుదిద్దుకుంటున్నాయి. సుమారు 25 కోట్ల రూపాయల భారీ అంచనా వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు, కర్నూలు గర్వించదగ్గ కట్టడంగా నిలవబోతోంది. ఇప్పటివరకు రూ. 2.5 కోట్ల విలువైన పనులు పూర్తయ్యాయి. ఈ మహత్కార్యం త్వరగా పూర్తి కావాలంటే ప్రతి ముస్లిం సోదరుడు, దాతలు ఉదారంగా స్పందించి తమ వంతు సహాయ సహకారాలు అందించాలి." అని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వ యంత్రాంగానికి కృతజ్ఞతలు గవర్నమెంట్ ఖాజీ మౌలానా ఇస్మాయిల్ సాబ్ మాట్లాడుతూ.. నగరవాసులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. పండుగ ప్రశాంతంగా జరిగేలా సహకరించిన పోలీస్ శాఖకు, మున్సిపల్ అధికారులకు మరియు ప్రభుత్వ యంత్రాంగానికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. కమిటీ సభ్యుల పర్యవేక్షణ ఈ కార్యక్రమాన్ని మసీదు కమిటీ సభ్యులు అత్యంత క్రమశిక్షణతో పర్యవేక్షించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు: అధ్యక్షులు: అబ్దుల్ హమీద్ ఉపాధ్యక్షులు: కాశిం మియా ప్రధాన కార్యదర్శి: ముల్ల హుస్సేన్ సాహెబ్ ఉపకార్యదర్శి: ఖాజా మియా కోశాధికారి: దీ. నూర్ అహ్మద్ కమిటీ సభ్యులు: అబ్దుషకూరు, అబ్దుల్లా, రషీద్ మియా, ఖాజా బాషా, ఖాజా , డి. మహబూబ్ బాషా, షేక్ ఫిరోజ్ మరియు ఇతర సభ్యులు ఈ వేడుకల్లో క్రియాశీలకంగా వ్యవహరించారు.

# రంజాన్ ఈద్ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భూమా







**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

ముస్లిం సోదర సోదరీమణులందరికీ పవిత్ర రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. నెల రోజుల పాటు భక్తి శ్రద్ధలతో కఠిన ఉపవాస దీక్షలు ఆచరించి, ఖురాన్ పఠనం, ప్రార్థనలతో పవిత్ర రంజాన్ నెలను విజయవంతంగా ముగించుకోవడం ఎంతో ఆనందదాయకం ఉందని తెలిపారు. ప్రవక్త మహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చూపిన మార్గాన్ని అనుసరిస్తూ, జకాత్ ద్వారా అవసరంలో ఉన్న సాటి వారిని ఆదుకోవడం ముస్లిం సమాజంలోని మానవత్వానికి గొప్ప నిదర్శనం అని తెలిపారు. అల్లాహ్ కృపా కటాక్షాలు అందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు నిండాలని కోరుకుంటూ నంద్యాల భీమవరం రోడ్డులోని ఆల్వార్ ఖాన్ ఈద్గాహ్ వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న నంద్యాల మాజీ ఎమ్మెల్యే శ్రీ భూమా బ్రహ్మానందరెడ్డి ఈ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులందరికీ పవిత్ర రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనముగా ఈదుల్ ఫితర్ వేడుకలు









**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాల జిల్లాలో ఘనంగా ఈద్ ఉల్ ఫితర్ వేడుకలు – భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు ముస్లిం సోదరులు నిర్వహించారు. అల్లాకు కృతజ్ఞతలు తెలిపే పర్వదినమే ఈద్–ఉల్–ఫితర్ అని ఇమాముల సంఘం జిల్లా అధ్యక్షులు అంజద్ భాష సిద్ధికి పేర్కొన్నారు. నంద్యాల జిల్లా వ్యాప్తంగా ఈద్ ఉల్ ఫితర్ (రంజాన్) పండుగ వేడుకలు అత్యంత భక్తిభావంతో, సోదరభావంతో మిన్నంటాయి. పవిత్ర రంజాన్ మాసం ముగిసిన సందర్భంగా, ముస్లిం సోదరులు జిల్లాలోని అన్ని ఈద్గాహ్‌లు మరియు మసీదులలో సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. నెల రోజుల పాటు అత్యంత నిష్ఠతో ఉపవాస దీక్షలు (రోజా) చేపట్టిన ముస్లింలు, నిన్న సాయంత్రం నెలవంక దర్శనమివ్వడంతో నేడు పండుగను ఘనంగా జరుపుకున్నారు. నంద్యాల పట్టణంలోని ప్రధాన ఈద్గా వద్ద వేల సంఖ్యలో ముస్లింలు చేరి 'నమాజ్–ఎ–ఈద్' నిర్వహించారు. అల్లాహ్ కరుణాకటాక్షాల కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నంద్యాల సాయిబాబా నగర్ ఈద్గానందు ఇమాముల సంఘం అధ్యక్షులు అంజద్ భాష ఆధ్వర్యంలో ఈద్ నమాజ్ నిర్వహించారు ఈ సందర్భంగా నంద్యాల జిల్లా ఇమాముల సంఘం అధ్యక్షులు అంజద్ భాష మాట్లాడుతూ.. "ఈద్ ఉల్ ఫితర్ అనేది అల్లాకు కృతజ్ఞతలు తెలిపే గొప్ప పవిత్రమైన రోజు. ఇస్లాం మతం సర్వ మానవాళి హితాన్ని కోరుతుంది. ఆనందాన్ని పంచుకోవడం, సోదరభావాన్ని పెంపొందించడమే ఈ పండుగ యొక్క అంతరార్థం" అని పేర్కొన్నారు. హిందూ–ముస్లింలు ఒకరికొకరు ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలుపుకోవడం ద్వారా మత సామరస్యాన్ని చాటిచెప్పారు. పండుగ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా యంత్రాంగం మరియు పోలీసు శాఖ వారు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. పేదలకు 'ఫిత్రా' (దానం) పంపిణీ చేయడంతో జిల్లా అంతటా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# జిల్లావ్యాప్తంగా అన్ని మసీదులు, ఈద్గాల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు







పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.

నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు జిల్లాలోని పోలీసు అధికారులు మరియు సిబ్బంది మసీదులు ఈద్గాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగింది. రంజాన్ పర్వదినం సందర్భంగా నంద్యాల జిల్లా ముస్లిం సోదర, సోదరీమణులకు జిల్లా ఎస్పీ శుభాకాంక్షలు తెలియ చేశారు. జిల్లాలో ముస్లిం సోదరులు అత్యంత పవిత్రంగా జరుపుకునే రంజాన్ పర్వదినం పురస్కరించుకుని జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలలో భాగంగా మసీదులు, ఈద్గా ప్రార్థనా మందిరాలు/స్థలాల వద్ద పోలీసులు పటిష్ట బందోబస్తు చేపట్టారు. వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చర్యలు చేపట్టారు. డ్రోన్ కెమెరాలతో కూడా నిఘా ఏర్పాటు చేశారు.

# మహమ్మద్ ప్రవక్త బోధనలే మనకు మార్గదర్శనం: జాయింట్ కలెక్టర్ నూరూల్ ఖమర్





కర్నూలు ఈద్గాలో ఘనంగా రంజాన్ ప్రార్థనలు ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

మహమ్మద్ ప్రవక్త చూపిన శాంతి, కరుణ మరియు సోదరభావం కలిగిన బోధనలే మనందరికీ నిజమైన మార్గదర్శకాలని కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ నూరూల్ ఖమర్ పేర్కొన్నారు. శనివారం ఉదయం రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని కర్నూలు బస్టాండ్ సమీపంలోని ఈద్గా మైదానంలో జరిగిన సామూహిక ప్రార్థనల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి నమాజ్ నిర్వహించిన అనంతరం, ఆయన వారితో ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ తెలిపారు. అనంతరం మీడియాలో మాట్లాడుతూ.. పవిత్ర రంజాన్ మాసంలో పాటించిన క్రమశిక్షణ, దైవచింతన మరియు పేదలకు తోడ్పడే గుణం కేవలం ఈ మాసానికే పరిమితం కాకూడదని సూచించారు. "రంజాన్ మాసం నేర్పిన సోదరభావం, సేవా నిరతి మునుముందు కూడా కొనసాగాలి. ప్రవక్త బోధించిన సన్మార్గంలో నడుస్తూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి," అని జేసీ పిలుపునిచ్చారు. ఈ ప్రార్థనా సమావేశంలో భారీ సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

# గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం







ఉగాది పండుగ సందర్భంగా కబడ్డీ పోటీలు.

ఆదోని (పల్లె వెలుగు):

ఉగాది సందర్భంగా నెట్టేకల్ గ్రామంలో కబడ్డీ పోటీలు 19,20 న ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈరోజు ఫైనల్ మ్యాచ్ హోరా హోరీగా జరిగింది. ఈ తుది బోరులో గెలుపొందిన విజేతలుగా మొదటి బహుమతి ఆదోని రామలింగేశ్వర టీమ్, రెండోవ బహుమతి స్కై టీమ్, మూడోవ బహుమతి చిన్న తుంబలం టీం, నాల్గవ బహుమతి పప్లి టీమ్ లు విజేతలుగా నిలిచాయి. గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి మారుతి నాయుడు అందించారు. రెండోవ బహుమతి గట్టు గల గ్రామ ఇంచార్జ్ నాగరాజు అందించినారు. మూడవ బహుమతి వీరారెడ్డి అందించారు. నాలుగో బహుమతి రవీందర్ సింగ్ అందించారు. నెట్టేకల్ గ్రామంలో పెద్ద ఎత్తున యువకులు, పెద్దలు అందరూ పాల్గొని ఆటల పోటీలను తిలకించారు. ఎలాంటి గొడవలు లేకుండా పోటీలు నిర్వహించడానికి సహకరించిన గ్రామ ప్రజలు ప్రత్యేక



ధన్యవాదాలు తెలిపిన గట్టేకల్ గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు.

## డోన్ ఈద్గాలో ఘనంగా రంజాన్ ప్రార్థనలు: పాల్గొన్న ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాశ రెడ్డి






పల్లె వెలుగు -డోన్

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని డోన్ పట్టణంలోని ఈద్గా ప్రాంగణం ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లింది. శనివారం ఉదయం జరిగిన ప్రత్యేక ఈద్ ప్రార్థనల్లో డోన్ శాసనసభ్యులు శ్రీ కోట్ల జయసూర్య ప్రకాశ రెడ్డి పాల్గొని, ముస్లిం సోదరులకు హృదయపూర్వక 'ఈద్ ముబారక్' శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, సమాజంలో మత సామరస్యాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. ముస్లిం సోదరుల ఐక్యత, క్రమశిక్షణతో కూడిన నమాజ్ దేశానికి శాంతిని, ఐక్యతను చేకూర్చాలని ఆయన ఆకాంక్షించారు. మత భేదాలు లేకుండా అందరూ కలిసి మెలిసి జీవించినప్పుడే నిజమైన శాంతి సాధ్యమవుతుందని, రంజాన్ పండుగ మానవత్వానికి, ప్రేమకు ప్రతీక అని కొనియాడారు. ఈ పండుగ ప్రతి ఇంటిలో సుఖశాంతులను నింపాలని, సమాజంలో పరస్పర గౌరవం, సోదరభావం మరింత బలపడాలని కోరుకున్నారు. ముస్లిం సోదరులు సముదాయంగా నమాజ్ నిర్వహించి, ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఎమ్మెల్యే స్థానికులతో కలిసి కాసేపు గడిపి, చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, ముస్లిం మత పెద్దలు, వివిధ పార్టీల నాయకులు, యువకులు మరియు భారీ సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో రంజాన్





బండి ఆత్మకూరు పల్లె వెలుగు మార్చి 21:

బండి ఆత్మకూరు మండలంలో ముస్లిం మైనార్టీ సోదరులు భక్తిశ్రద్ధలతో రంజాన్ పండుగను జరుపుకున్నారు. చిన్న పెద్ద తారతమ్యం లేకుండా మైనార్టీ సోదరులందరూ ఈద్గాలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకొని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సోదర భావానికి సౌభ్రాతృత్వానికి ప్రతీకగా ఉన్న రంజాన్ పండగను బండి ఆత్మకూరు గ్రామం తో పాటు పార్నపల్లి సంత జుటూరు, కాకునూరు ఎర్రగుంట్ల కడమల కాలువ పరమటూరు లింగాపురం తదితర గ్రామాలలో రంజాన్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. జి సి పాలెం లో కంచె ఏర్పాటుకు పదివేల విరాళం బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న గాలి చెన్నయ్యపాలెం గ్రామంలో ఈద్గా ప్రాంతంలో కంచె ఏర్పాటు గాను తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జి, గ్రామ ఉపసర్పంచ్ కంచర్ల లింగారెడ్డి పదివేల రూపాయల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. కంచె ఏర్పాటుకు పదివేల రూపాయల విరాళం అంద చేసిన లింగారెడ్డికి ముస్లిం మైనార్టీ సోదరులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఉసిరికాయలపల్లి కోట మైసమ్మ ఆలయ బ్రహ్మోత్సవాలు

కారేపల్లి, మార్చి 17 :

కారేపల్లి మండల పరిధిలోని కోటమైసమ్మ దేవాలయం బ్రహ్మోత్సవాలు ఈ నెల 20 నుండి ప్రారంభం కానున్నట్లు ఆలయ చైర్మన్ పర్సా పట్టాభి రామారావు, ఈఓ కె.వేణుగోపాలాచార్యులు తెలిపారు. బ్రహ్మోత్సవాలు మూడు రోజుల పాటు కొనసాగనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

# కొత్తూరు దేవస్థానం అభివృద్ధికి రూ 50 వేలు విరాళం



**పాణ్యం మార్చి 21 పల్లె వెలుగు :**

మండలం పరిధిలోని ఎస్,కొత్తూరు గ్రామంలో వెలసిన ప్రముఖ శైవ క్షేత్రం లక్షలాది మంది భక్తుల ఆరాధ్య దైవం శ్రీ వల్లి దేవసేన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధి కోసం పాణ్యం పట్టణానికి చెందిన మాదాసు వెంకట చంద్రశేఖర్ బాబు వారి సతీమణి విజయలక్ష్మి దంపతులు వీరికి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారు ఇంటి ఇలవేల్పు కావడంతో మొక్కుబడిగా రూ 50000 విరాళంగా దేవస్థానం అభివృద్ధికి ఇచ్చినట్లు శనివారం ఆలయ ఈవో రామకృష్ణ తెలిపారు.వీరికి ఆలయ మర్యాదలతో శ్రీ స్వామి వారికి అభిషేకములు, అర్చనలు,విశేష పూజలు నిర్వహించి శేష వస్త్రములు పూలమాలతో వారిని సత్కరించి తీర్థ ప్రసాదములు అందజేశారు.ఈ కార్యక్రమంలో బేతంచెర్ల సిమెంట్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బాలకృష్ణ, ఉపాధ్యాయురాలు రాధిక ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రాల జాడేదీ..



**పాణ్యం మార్చి 21 పల్లె వెలుగు :**

మండల కేంద్రంలో స్వచ్ఛంద సంస్థ ప్రతి నిధుల సహకారంతో చలివేంద్రాలు వెలిసేవి ఉదయం 10 గంటల తర్వాత బయటకు వెళ్లాలంటేనే ఎండలకు జనం భయపడుతున్నారు సాయంత్రం 4 గంటల వరకు ఎండ తీవ్రత అధికంగా ఉంటుంది. సాయంత్రం అయినా వేడి వాతావరణం తగ్గడం లేదు ఏప్రిల్ నెల వస్తున్న చలివేంద్రాల జాడ ఎక్కడ లేదు.దాహం వేస్తే మంచి నీటి బాటిల్లపైనే ఆధారపడవలసి వస్తుంది అవేసవి కాలంలో వాహనదారులు, పాదచారులు ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు,ఎండల తీవ్రత దృష్ట్యా మండల కేంద్రంలోని రద్దీ కూడళ్లు, బస్ స్టాండ్లు, జాతీయ రహదారుల సమీపంలో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలి.దాతలు, స్వచ్ఛంద సంస్థలు, గ్రామపంచాయతీ వారు కలిసి చల్లటి మంచినీటి కేంద్రాలను ఏర్పాటు చేసి,బాటసారులకు ఉపశమనం కలిగించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# గ్యాస్ గోడౌన్ పై తాసిల్దార్ ఆకస్మికతనిఖీ



**గూడూరు పల్లెవెలుగు మార్చి 21**

వినియోగదారులకు అంతరాయం లేకుండా సక్రమంగా అందించాలని తహసిల్దార్ వెంకటేష్ నాయక్ పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోని గ్యాస్ గోడౌన్ శనివారం ఆయన తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అవసరం మేరకు వినియోగదారులకు గ్యాస్ సిలిండర్లు అందుబాటులో ఉన్నాయి అన్నారు . వినియోగాలు ఎవరు కూడా తొందరపాటు నిర్ణయం తీసుకోవద్దన్నారు. గ్యాస్ బుక్ చేసుకున్న ప్రతి ఒక్కరికి రెండు రోజుల్లో ఇంటికి వస్తుందని ఆయన తెలిపారు. గ్యాస్ నిర్వాహకులు అక్రమ వసూళ్లకు పాల్పడితే స్థానిక పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయానికి ఫిర్యాదు చేస్తే లైసెన్స్ రద్దు చేయడంతో పాటు క్రిమినల్ కేసును నమోదు చేస్తామని ఆయన తెలిపారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు







**హోళగుంద పల్లె వెలుగు మార్చి 21**

పవిత్ర రంజాన్ పండుగ వేడుకలను మండల వ్యాప్తిగా శనివారం ముస్లీమ్ లు ఘనంగా జరుపుకున్నారు. గజ్జహళ్లి గ్రామంలో భక్తి, శ్రద్ధలతో ఈద్గాల వద్ద ప్రత్యేక సామూహిక ప్రార్ధనలు చేశారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ఆప్యాయంగా రంజాన్ పండుగ (ఈద్ ముబారక్ ) శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, ఐక్యత మరింతగా బలపడాలని ఆకాంక్షించారు. ఈద్ ఉల్ ఫితర్ ను భక్తి శ్రద్ధలతో సోదర భావంతో నిర్వహించారు.మత పెద్దలు ఈద్గాల వద్ద సామూహిక నమాజ్ లలో దైవం అందించిన దివ్య ఖోరాన్ వాక్కులను ఉపదేశించారు. దేవుని కృప పొందటానికి ముస్లీమ్ లు ఆచరించవలసిన నియమాలు, వాటి ప్రాధాన్యతను వివరించారు.అల్లాహ్ కు కృతజ్ఞతలు తెలుపుకున్నారు.



# కురుబలు అన్ని రంగాలలో రాణించాలి

**అన్ని సమస్యలు పరిష్కారానికి శ్రీశైలంలో చర్చా వేదిక.**

**రాష్ట్ర కురుబ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప.**

**ఆదోని (పల్లె వెలుగు):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురుబల ఐక్యత మరియు అన్ని రంగాల్లో ఎదగడానికి ప్రాణాలిక ఎలా ఉండాలి అని చర్చించడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురుబ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప అధ్యక్షతనంలో వచ్చేనెల 4 మరియు 5 తారీకు శ్రీశైలం నందు ఒక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకున్నాము అందుకుగాను ప్రతి జిల్లాకు సందర్శించి కురుబలను ఏకతాటిగా ముందుకు వెళ్లాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురుబ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప కురువ బాంధవులకు సూచించారు ఈరోజు అనంతపురం జిల్లాలో ఆర్ అండ్ బి అతిథి గృహం నందు అనంతపురం జిల్లా కురుబలందరినీ పిలిపించి కురువలు మాట్లాడడం జరిగింది ఇందులో కురువలకు సంబంధించిన విషయాలను మాట్లాడాలని కురువ సోదరులందరూ మీ సమస్య ఏముంది వచ్చే నెల 5 తేదీలలో కార్యక్రమంలో చెప్పండి పరిస్కారం విధంగా రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేస్తామని చైర్మన్ తెలిపినారు ఈ కార్యక్రమానికి హాజరైన అనంతపురం జిల్లా కురువ సోదరులు జగదీష్ కృష్ణమూర్తి కాటమయ్య మల్లికార్జున దానా స్వామి గారు ఈశ్వరయ్య ఆవుల కృష్ణయ్య పర్సురం మరియు కురువ బాంధవులు పెద్దలు యువకులు అందరూ పాల్గొని వచ్చే నెల 5వ తారీఖు



జరగనున్న రాష్ట్ర కురువ ఆత్మీయ సమావేశానికి పెద్ద ఎత్తున వచ్చి ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేసుకుని మన డిమాండ్లను పరిష్కరించే దిశగా తీసుకెళ్లాలని అందరూ భావించారు కురువ ఆత్మీయ సమావేశానికి పెద్ద ఎత్తున వచ్చి ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేసుకుని మన డిమాండ్లను పరిష్కరించే దిశగా తీసుకెళ్లాలని అందరూ భావించారు.

# ప్రమీల కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలి

**ప్రమీల కుటుంబాన్ని ప్రమర్శించిన మాల మహానాడు నాయకులు.**

**ప్రమీల ఆత్మహత్య కారణమైన ముద్దాయిని వెంటనే అరెస్టు చేయాలి.**

**ఆదోని (పల్లె వెలుగు):**

ఆదోని తాలూకాలోని చాగి గ్రామానికి చెందిన యువతి మాల ప్రమీల 24 సంవత్సరాలు మృతిపై విషాదం నెలకొంది. ఈ నెల 17వ తేదీన ఆదోని మెడికల్ స్టోర్‌లో పనిచేస్తున్న ప్రమీలపై ఆస్పరి మండలం చిగిలి గ్రామానికి చెందిన వడ్డె రవి అనే వ్యక్తి దాడి చేయడంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఆమె అదే రోజు ఆత్మహత్యకు పాల్పడింది. ఈ విషాద ఘటన నేపథ్యంలో శనివారం మాల మహానాడు నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. నరసప్ప, ఆదోని నియోజకవర్గ అధ్యక్షుడు దాసరి నరేష్, ఆదోని తాలూకా అధ్యక్షుడు చాగి రాముడు, గులేప్ప ఆధ్వర్యంలో గ్రామానికి చేరుకుని కుటుంబ సభ్యులను ఓదార్చారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నాయకులు పలు డిమాండ్లు చేశారు. ప్రమీలపై దాడి చేసిన నిందితుడిని వెంటనే అరెస్ట్ చేయాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. లిఅలాగే బాధిత కుటుంబానికి రూ.20 లక్షల ఆర్థిక సహాయం అందించడంతో పాటు కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ అలాగే హోమ్ మినిస్టర్ గ్రామానికి వెళ్లి పరామర్శించి భవిష్యత్తులో ఏ మహిళకు ఇలాంటి సంఘటన జరగకుండా చూడాలని కోరారు మా డిమాండ్లు



నెరవేర్చకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని నాయకులు హెచ్చరించారు. ఈ ఘటనపై స్థానికంగా తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. పోలీసులు కేసు నమోదు చేసినా ముద్దాయి ని ఇంతవరకు అరెస్టు చేయకపోవడం వెనక ఉన్న రాజకీయ అంతరాయం ఏమిటని ప్రశ్నించారు. దర్యాప్తు ను వేగవంతం చేసి ముద్దాయిని వెంటనే అరెస్టు చేయాలని అతని వెనుక ఉండ నడిపించిన వారి పై కేసు నమోదు చేయాలని. డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చక్రవర్తి, గిరి, రమేష్, శంకరప్ప, ఉల్లిగప్ప, లింగప్ప, కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# గట్టుప్పల్ అభివృద్ధికి నిధులు కేటాయించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం'



నూతనంగా ఏర్పడిన గట్టుప్పల్ మండల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన చర్యలు శూన్యమని మాజీ జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం అన్నారు. గట్టుప్పల్ గ్రామంలో ఇరుకైన రోడ్లతో రెండు వాహనాలు ఒకదానికొకటి ఎదురైతే సజావుగా వెళ్లే పరిస్థితి లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. నూతనంగా ఏర్పడిన గట్టుప్పల్ మండల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన చర్యలు శూన్యమని మాజీ జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం అన్నారు. గట్టుప్పల్ గ్రామంలో ఇరుకైన రోడ్లతో రెండు వాహనాలు ఒకదానికొకటి ఎదురైతే సజావుగా వెళ్లే పరిస్థితి లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మండల అభివృద్ధికి నిధులు కేటాయించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని దుయ్యబట్టారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో రెండు పర్యాయాలు గ్రామంలో రోడ్డు వైడనింగ్ చేయుటకు సంబందిత అధికారులు సర్వే చేసి రూ.5 కోట్ల వ్యయంతో డబుల్ రోడ్డు (సి.సి) నిర్మాణం, రూ.3 కోట్ల వ్యయంతో సైడ్ డ్రెయిన్ పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ఈఎన్‌సీ వద్ద పెండింగ్‌లో ఉన్న వాటిని వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో గట్టుప్పల్ వాయిల్లపల్లి బీటీ రోడ్డు నిర్మాణం కోసం రూ.3.50 కోట్లతో మంజూరైన నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రద్దు చేశారని, వాటిని మంజూరు చేసి పనులు ప్రారంభించాలన్నారు.

# ఈతకు వెళ్లి యువకుడి మృతి: గోపాలనగరంలో విషాదంలిమృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి






**పల్లె వెలుగు - ప్యాపిలి**

ప్యాపిలి మండలం గోపాలనగరం గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో మునిగి ఓ యువకుడు ప్రాణాలు కోల్పోయిన ఘటన స్థానికులను కలిచివేసింది. గోపాలనగరం గ్రామానికి చెందిన చాకలి ఎర్రగొండ వెంకట కృష్ణ (32), శుక్రవారం ఉదయం సుమారు 11:30 గంటల సమయంలో ఊటకొండ గ్రామంలోని చెరువుకు ఈత కోసం వెళ్లారు. అయితే నీటి లోతును అంచనా వేయలేకపోవడంతో ప్రమాదవశాత్తు నీటిలో మునిగి గల్లంతయ్యారు. శుక్రవారం నుండి స్థానికులు గాలింపు చర్యలు చేపట్టినప్పటికీ ఫలితం లేకపోయింది. శనివారం ఉదయం 10:45 గంటల సమయంలో వెంకట కృష్ణ మృతదేహం నీటిపై తేలడంతో గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం పంచనామా నిర్వహించి, పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని డోన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తహశీల్దార్ కార్యాలయ వర్గాలు ఘటనపై వివరాలు సేకరించి, బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరపున భరోసా కల్పించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎమ్మెల్యే కోట్ల పరామర్శ: వెంకట కృష్ణ మరణ వార్త తెలిసిన వెంటనే డోన్ శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. డోన్ ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీ వద్ద ఉన్న మృతదేహానికి ఆయన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిండు నూరేళ్లు బ్రతకాల్సిన యువకుడు అకాల మరణం చెందడం ఎంతో విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. పుట్టెడు దుఃఖంలో ఉన్న బాధిత కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించి ధైర్యం చెప్పారు. ప్రభుత్వ పరంగా, వ్యక్తిగతంగా ఆ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ దుర్ఘటనపై స్పందిస్తూ, వేసవి కాలం మరియు సెలవు దినాల్లో యువత, చిన్న పిల్లలు చెరువులు, కుంటల వద్దకు వెళ్లేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. తెలియని లోతుల్లోకి వెళ్లి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని, ఇటువంటి ప్రమాదాలు జరగకుండా ప్రజలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, ప్రతాప్,దామోదర్ పాల్గొన్నారు.

# టీడీపీ సీనియర్ నాయకుడు మృతి



**సి బెళగల్ పల్లెవెలుగు మార్చి 21**

సి బెళగల్ మండల టీడీపీ కన్వీనర్ చంద్ర శేఖర్ చిన్నాన్న, టీడీపీ సీనియర్ నాయకుడు సోముడు 45 పోలకల్ గ్రామం గుండె పోటుతో మరణించాడు స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కేడీసీసీ ఛైర్మెన్ విష్ణువర్ధన్ రెడ్డి కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మృత దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇవ్వడమైనది.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేణుగోపాల స్వామి ఆలయ పునరుద్ధరణకు భారీ విరాళం

**పల్లె వెలుగు -డోన్,**



ప్యాపిలి మండలం బురుగుల గ్రామంలో పురాతన శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయ పునరుద్ధరణ పనులకు డోన్ ఎం ఏల్ ఏ కోట్ల జయ ప్రకాష్ రెడ్డి తమ వంతు సాయంగా విరాళాలను అందజేశారు. శనివారం డోన్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాశ రెడ్డి ఆలయ నిర్మాణ పనుల నిమిత్తం లక్ష రూపాయలు,లక్ష్మి నారాయణ లక్ష విరాళంగా ప్రకటించి, ఆ మొత్తాన్ని కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ, ప్రాచీన ఆలయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఆధ్యాత్మిక చింతనతో పాటు గ్రామాల్లోని దేవాలయాలను అభివృద్ధి చేయడం వల్ల గ్రామ శాంతి, సౌభాగ్యం చేకూరుతాయని ఆయన పేర్కొన్నారు. బురుగుల గ్రామస్తులు మరియు భక్తులు ఈ పునరుద్ధరణ మహత్కార్యంలో భాగస్వాములు కావాలని కోరారు. తమ పిలుపు మేరకు స్పందించి తక్షణమే విరాళం అందజేసిన ఎమ్మెల్యే, లక్ష్మీనారాయణ యాదవ్ బురుగుల గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు నాయకులు పాల్గొన్నారు.

# ప్యాపిలి మండలంలో మిన్నంటిన 'ఈద్' సంబరాలు





**పల్లె వెలుగు -ప్యాపిలి**

ప్యాపిలి మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు ఈద్-ఉల్-ఫితర్ రంజాన్ పండుగను శనివారం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు ముగించుకుని, శనివారం ఉదయం ముస్లింలు నూతన వస్త్రాలు ధరించి ఈద్గా వేదికగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. తక్బీర్ పఠనంతో మార్మోగిన వీధులు పట్టణంలోని స్థానిక మహబూబ్ సుభాని కట్ట నుండి ముస్లిం సోదరులు భారీ ఎత్తున సామూహికంగా తక్బీర్ పఠిస్తూ ఊరేగింపుగా ఈద్గాకు చేరుకున్నారు. ఈ సందర్భంగా పట్టణ వీధులన్నీ ఆధ్యాత్మిక శోభతో నిండిపోయాయి. మానవత్వమే రంజాన్ సందేశం ఈద్గాలో ప్రభుత్వ ఖాజీ మహబూబ్ ఖాన్ ఆధ్వర్యంలో ప్రత్యేక నమాజ్ నిర్వహించారు. అనంతరం ఆయన ఈద్ ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రసంగించారు. ఉపవాస పరమార్థం: "నెల రోజుల పాటు చేసే ఉపవాసాల ద్వారా పేదల ఆకలి దప్పుల బాధను స్వయంగా తెలుసుకోవడమే రంజాన్ ప్రధాన ఉద్దేశ్యం" అని ఆయన పేర్కొన్నారు. దానగుణం: సంపాదనలో కొంత భాగాన్ని పేదలకు దానధర్మాలు జకాత్, ఫిత్రా చేయడం ద్వారానే పండుగ సంపూర్ణమవుతుందని హితవు పలికారు. వెల్లివిరిసిన సోదరభావం ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులు ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ 'ఈద్ ముబారక్' తెలుపుకున్నారు. చిన్నపెద్ద తేడా లేకుండా అందరూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకుంటూ సోదరభావాన్ని చాటారు. గ్రామగ్రామాన వేడుకలు ప్యాపిలి పట్టణంతో పాటు మండల పరిధిలోని: రాచర్ల, జలదుర్గం చిన్న పొదిళ్ల, పోతుదొడ్డి కొమ్మెమర్రి, ఏనుగుమర్రి, మెట్టుపల్లి మొదలగు గ్రామాల్లో కూడా రంజాన్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆయా గ్రామాల్లోని మసీదులు, ఈద్గాలు ముస్లింలతో కిటకిటలాడాయి. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పండుగ ప్రశాంత వాతావరణంలో ముగిసింది.

# ఘనంగా రంజాన్ ప్రార్థనలు

**గూడూరు పల్లెవెలుగు మార్చి 21**





రంజాన్ పర్వదినం సందర్భంగా గూడూరు మండలంవ్యాప్తంగాముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక నమాజులు ఆచరించి పండుగ జరుపుకున్నారు. శుక్రవారం నెలవొంక కనిపించడంతో ముస్లింలు ఈద్-ఉల్-ఫితర్ జరుపుకున్నారు. గత 30 రోజులుగా కఠోర ఉపవాస దీక్షలు విజయవంతగా పూర్తి చేసిన ముస్లింలు నెలవంకను చూసి సంబరాలు నిర్వహించారు. ఒకరికొకరు ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆలింగనం చేసుకున్నారు .ముస్లిం సోదరులు ఈద్గాకు వెళ్లి నమాజు చేశారు గూడూరు పట్టణంలో నీ ముస్లిం సోదరులు శనివారం భక్తిశ్రద్ధలతో రంజాన్ పండుగ సందర్భంగా ఉదయం 8:30 గంటల నుండి పట్టణంలోని ఎనిమిది మసీదుల నుండి ముస్లిం సోదరులు జామియా మసీదు దగ్గరకు బయలుదేరి అక్కడి నుండి ఎమ్మిగనూరు రోడ్డు వైపు ఉన్న ఈద్గాకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు జరుపుకున్నారు ఈ ప్రార్థనలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గూడూరు ఎస్సై రాజకుల్లయప్ప సి.బెళగల్ ఎస్సై వేణుగోపాల్ రాజు పోలీస్ బందో బస్తు ఏర్పాటు చేశారు.

# నందికొట్కూరులో జరిగే ఏఐటియుసి జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**కొలిమిగుండ్ల విలేకరి (పల్లె వెలుగు న్యూస్ ) రిపోర్టర్ మహేష్ :-**



నందికొట్కూరులో,నిర్వహించనున్న ఏఐటీయూసీ జిల్లా మహాసభలను కార్మికులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఏఐటీయూసీ యూనియన్ ప్రధాన కార్యదర్శి మహేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కుల పరిరక్షణ, వేతనాల పెంపు, కార్మిక సంక్షేమం కోసం ఏఐటీయూసీ నిరంతరం పోరాటాలు చేస్తోందని తెలిపారు.జిల్లాలోని వివిధ రంగాల కార్మికులు ఐక్యంగా పాల్గొని తమ సమస్యలను మహాసభలో ప్రస్తావించాలని ఆయన కోరారు. కార్మికుల ఐక్యతతోనే సమస్యలకు శాశ్వత పరిష్కారం సాధ్యమవుతుందని అన్నారు.అందువల్ల మండలంలోని కార్మికులు, డ్రైవర్లు, నిర్మాణ కార్మికులు, ఇతర రంగాల కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని నందికొట్కూరులో జరిగే జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల ప్రెసిడెంట్ చంటి, మండల కోశాధికారి శ్రీరంగ, రైతు సంఘం సభ్యుడు రామ్మోహన్, ఆటో యూనియన్ కార్యదర్శి కంబగిరి, సహాయ కార్యదర్శి నాగరాజు,ట్రెజరీ రాజు, , లక్ష్మీనారాయణ, కిషోర్, వెంకటేష్, సురేష్, మదర్స మొదలగు కార్మికులు, సభ్యులు పాల్గొనడం జరిగినది.

## నేదునూరి మాట కవితా అక్షర చైతన్యం మార్పుకు దిక్సూచి



పల్లె వెలుగు:

(మార్చి 21 ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా)

కవిత అక్షరమై
అన్యాయంపై
గర్జిస్తుంది
కవిత మనిషి మౌనాన్ని
చేధించి
గుండెలో రగిలే బాధను
మోగించే సుమర శంఖం
కవిత్వం పదాల పొందిక కాదు
సమాజ గాయాలకు
పూసే లేపనం
అణిచివేతకు ఎదురు తిరిగే
ఆయుధం
అణగారిన వర్గాల గొంతుకై
నిలుస్తుంది
కవితసమాజ గాయాలకు
మందు నూతన ఆలోచనలకు
సృజనకు విత్తనాలు
నాటుతుంది ఆలోచనల
విప్లవానికి ఆయువుపట్టు
స్త్రీ పురుష వివక్షను
నిరసిస్తూ
లింగ సమానత్వాన్ని
శాసిస్తుంది
మూఢాచారాలను
ఎండకడుతూ
సమాజంలో వివేకాన్ని
జాగృతం చేస్తుంది
స్వార్థ రాజకీయాలను
అధికార అహంకారాన్ని
ప్రశ్నించే గొంతుక కవిత
సుస్థిరపాలనకు దిక్సూచి
ప్రజాస్వామ్య స్ఫూర్తిని
రగిలిస్తుంది
కవిత లోకం పోకడను మార్చే
శక్తి సమాజ విప్లవ ప్రదాత
మనిషిని మనిషిగా చూడమని
ప్రభోదించే మానవీయ
విలువల పరివ్యాప్తిలో
కవిత బలమైన శక్తి
కుల మతాల అడ్డుగోడలు
అక్షరంతో కూలుస్తుంది
జాతి ఐక్యతకు ప్రగతికి
ప్రజాస్వామ్య రక్షణకు
రాజకీయ సుస్థిరతకు
ఆర్థిక పరిపుష్టికి కవిత
బలమైన వారధి
కవితా ఒక భావన కాదు
మనోవికాసానికి విజ్ఞాన
వెలుగుల్లో అజ్ఞాన చీకటిని
పారదోలే చైతన్య దివిటీ
సమాజ ఉజ్వల భవిష్యత్తు
సుస్థిర ప్రగతికి పురోగతికి
దిక్సూచి

నేదునూరి కనకయ్య
అధ్యక్షులు తెలంగాణ
ఎకనామిక్ ఫోరం
రచయిత,కాలమిస్ట్
కరీంనగర్

# నిరుద్యోగుల కల సాకారం: మంత్రి నారా లోకేష్ అంకితభావానికి నిదర్శనం

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కుమ్మరి/శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ సుధాకర్ కుమ్మరి**



**పల్లె వెలుగు -డోన్**

యువగళం పాదయాత్రలో నిరుద్యోగ యువతకు ఇచ్చిన ప్రతి మాటను మంత్రి నారా లోకేష్ నిలబెట్టుకుంటున్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ సుధాకర్ కుమ్మరి హర్షం వ్యక్తం చేశారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం 10,060 పోస్టులతో కూడిన భారీ '2026 జాబ్ క్యాలెండర్' విడుదల చేయడంపై ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సుధాకర్ కుమ్మరి విలేకరులతో మాట్లాడుతూ పాదయాత్రలో యువత పడుతున్న ఇబ్బందులను కళ్ళారా చూసిన లోకేష్ అధికారంలోకి రాగానే ఉద్యోగాల భర్తీకి ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. నేడు జాబ్ క్యాలెండర్ విడుదల ద్వారా ఆ హామీని నెరవేర్చి నిరుద్యోగుల ఇళ్లలో అసలైన ఉగాది పండుగ వెలుగులు నింపారని, ఎలాంటి అవినీతికి తావులేకుండా, అత్యంత పారదర్శకమైన పద్ధతిలో నియామకాలు చేపడుతూ యువత భవిష్యత్తుపై భరోసా కల్పిస్తున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు మంత్రి లోకేష్ రాష్ట్రాన్నిపెట్టుబడులకు కేరాఫ్ అడ్రస్‌గా మారుస్తున్నారని, అనేక కంపెనీలను ఆహ్వానిస్తూ యువతకు బంగారు బాటలు వేస్తున్నారని కొనియాడారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ గొప్ప అవకాశాన్ని యువత అందిపుచ్చుకోవాలి. ఎంతో కష్టపడి మిమ్మల్ని చదివించిన మీ తల్లిదండ్రుల కలలను సాకారం చేసుకోవాలి" అని ఆయన ఆకాంక్షించారు. రాష్ట్ర అభివృద్ధికి, యువత భవిష్యత్తుకు పెద్దపీట వేస్తున్న కూటమి ప్రభుత్వానికి నిరుద్యోగ యువత తరపున సుధాకర్ కుమ్మరి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# రంజాన్ పండుగ సందర్భంగా దేశాయ్ గురు రాజ్ కి ముస్లిం సోదరులు శుభాకాంక్షలు







**నందవరం పల్లె వెలుగు మార్చి 21**

రంజాన్ పండుగ సందర్భంగా బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మరియు జనత వారధి కో కన్వీనర్ గురురాజ్ దేశాయ్ కి శుభాకాంక్షలు తెలిపిన ముస్లిం పెద్దలు మరియు యువకులు. మండలకేంద్రంయైన నందవరంలోని బిజెపి కార్యలయంలో దేశాయ్ నెట్వర్క్ అదినేతకు ముస్లిం పెద్దలు మరియు యువకులు రంజాన్ పండుగ సందర్భంగా స్వీట్లతో, శాలువా మరియు గజమాలతో గురురాజ్ దేశాయ్ ని ఘనంగా సన్మానించి శుభాకంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మతపెద్దలు మరియు ముస్లిం సహోదరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ముస్లిం సోదరి సోదరిమణులకు రంజాన్ శుభాకాంక్షలు





**బుట్టా ఫౌండేషన్ అధినేత బుట్టా శివ నీలకంఠ**

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి 21**

రంజాన్ పర్వదిన సందర్భంగా ఎమ్మిగనూరు పట్టణంలోని స్టేట్ బ్యాంక్ సమీపంలోని ఆల్ హదీస్ ఈద్గా మరియు కమిటీ రోడ్‌లో ఉన్న ఈద్గా వద్ద పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన బుట్టా ఫౌండేషన్ అధినేత బుట్టా శివ నీలకంఠ బుట్టా శివ నీలకంఠ మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లిం సోదరులందరికీ అత్యంత పవిత్రమైన మాసమని, ఈ నెలలో ఉపవాస దీక్షలు పాటిస్తూ శాంతి, సహనం, సేవా భావాన్ని ప్రపంచానికి తెలియజేస్తారని తెలిపారు.మత భేదాలు లేకుండా అందరూ కలిసికట్టుగా జీవించాలనే సందేశాన్ని రంజాన్ పండుగ అందిస్తుందని అన్నారు. ఈ పవిత్ర పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులు సుఖసంతోషాలతో ఉండాలని, వారి కుటుంబాలలో శాంతి, ఐశ్వర్యాలు నెలకొనాలని ఆకాంక్షించారు. సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వం మరింత బలపడాలని ఆకాంక్షిస్తూ అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు నియోజకవర్గం యూత్ అధ్యక్షులు నజీర్ అహ్మద్,కర్నూలు జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు మహబూబ్ బేగ్, సోషల్ మీడియా కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు షేక్ సయ్యద్ చాందు బాషా, పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమ్ము రాజశేఖర్, పాల శ్రీనివాసరెడ్డి, జిల్లా చేనేత అధ్యక్షులు శివ ప్రసాద్, జిల్లా చేనేత హస్తకళల అధ్యక్షులు చేనేత మల్లి, జిల్లా ఎస్సీ సెల్ సెక్రెటరీ మధుబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి మహబూబ్ బాషా, పట్టణ ప్రధాన కార్యదర్శి గడ్డం అంజి,15 వ వార్డ్ ఇంచార్జ్ ఫయాజ్, పట్టణ కార్యదర్శి కర్రే రాముడు, పట్టణ జనరల్ సెక్రెటరీ రఘువీర్,మండలం సెక్రటరీ బజారి, వీరాంజి, ముస్లిం సోదరులు, వైయస్ఆర్ సీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనల్లో, ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి







**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి 21**

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఎమ్మిగనూరు పట్టణంలోని స్టేట్ బ్యాంక్ సమీపంలోని ఈద్గా మరియు ఈద్గా జామియా మసీద్‌లో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ప్రార్థనల్లో పాల్గొని, రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ , మంత్రి నారా లోకేష్ తరపున కూడా ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. రంజాన్ పండుగ పరస్పర సౌభ్రాతృత్వం, శాంతి, దయా గుణాలు మరియు సేవాభావాన్ని పెంపొందించే పవిత్రమైన పర్వదినమని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుర్ని కార్పొరేషన్ చైర్మన్, ఏఎంసీ చైర్మన్, మాజీ కౌన్సిలర్లు, వార్డ్ ఇన్‌చార్జీలు, టీడీపీ కర్నూలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్ , స్థానిక కూటమి పార్టీ నాయకులు మరియు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కళా రత్న అవార్డు గ్రహీతకు ఘన సన్మానం





**మహానంది, పల్లె వెలుగు**

నంద్యాలలోని రామకృష్ణ డిగ్రీ కళాశాలలోని స్వామి వివేకానంద ఆడిటోరియంలో సోమవారం ప్రపంచ కవిత దినోత్సవాన్ని పురస్కరించుకొని డాక్టర్ వైష్ణవ వెంకట రమణమూర్తి ని సాహితి, స్రవంతి, మిడ్ టౌన్ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా కవులందరూ ఘనంగా సన్మానించారు. ఉగాది సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చే ప్రభుత్వం ఇచ్చే కళా రత్న అవార్డుకు ఎంపికై, అవార్డు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన తో పాటు సుమారు 15 మంది కవులను సత్కరించారు. అవార్డు గ్రహీత రమణమూర్తి మాట్లాడుతూ.. జాతీయ కవితా దినోత్సవం రోజున ఇంత మంది కవులు తనను గౌరవించడం చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు. రమణమూర్తి వైష్ణవ శాకుంతలం, నైనార్ల చరిత్ర వంటి అనేక పుస్తకాలు రచించి సాహిత్యంలో ఎంతోమందిని తన శిష్యులను సాహిత్య ప్రియులుగా మార్చడం జరిగింది.

# సిద్దిపేట అభివృద్ధిపై హరీశ్ రావు విమర్శలు

- సీఎంకు బహిరంగ లేఖ
- "మాదే శ్రమ.. మీది శిలాఫలకం" అంటూ వ్యాఖ్యలు
- రూ.1070 కోట్ల పనుల రద్దుపై ఆగ్రహం
- రైతు రుణమాఫీ, రైతుబంధుపై ప్రశ్నలు



సిద్దిపేట అభివృద్ధి అంశంపై మాజీ మంత్రి హరీశ్ రావు రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాస్తూ పలు అంశాలను ప్రస్తావించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన భవనాలకు ఇప్పుడు రిబ్బన్ కటింగ్ చేస్తూ శిలాఫలకాలపై తన పేరు పెట్టుకోవడం తప్ప ప్రభుత్వం కొత్తగా ఏ పనీ చేయలేదని విమర్శించారు. సిద్దిపేటలో రూ.1070 కోట్ల అభివృద్ధి పనులను ప్రభుత్వం రద్దు చేసిందని ఆరోపించారు. ఇప్పటికే పనులు ప్రారంభమైన వెటర్నరీ కాలేజీని సొంత నియోజకవర్గం కొడంగల్‌కు తరలించడం సరికాదని అన్నారు. ఇది రాజకీయ కక్షతో తీసుకున్న నిర్ణయమని విమర్శించారు. అలాగే బీఆర్ఎస్ హయాంలో మంజూరైన ప్రాజెక్టులకే ఇప్పుడు శిలాఫలకాలు వేసుకుంటున్నారని మండిపడ్డారు. రైతు సమస్యలపై కూడా హరీశ్ రావు స్పందించారు. సిద్దిపేటలో 52 శాతం మంది రైతులకు రుణమాఫీ జరగలేదని, 22,819 మంది రైతులు ఇంకా లబ్ధి పొందలేదని తెలిపారు. సీఎం పర్యటిస్తున్న నర్మెట గ్రామంలోనే 350 మంది రైతులకు రుణమాఫీ కాలేదని పేర్కొన్నారు. వరుసగా మూడు సీజన్ల రైతుబంధు బకాయిలు చెల్లించలేదని ఆరోపించారు. మొక్కజొన్న రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై కూడా ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మద్దతు ధర ఉన్నప్పటికీ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఆలస్యంగా ప్రారంభించడం వల్ల రైతులు దళారులకు తక్కువ ధరకు పంట అమ్ముకోవాల్సి వచ్చిందని విమర్శించారు. రైతుల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధి చూపడం లేదని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు వల్లే సిద్దిపేటలో వ్యవసాయం అభివృద్ధి చెందిందని హరీశ్ రావు పేర్కొన్నారు. ఒకప్పుడు కరువుతో ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రాంతం ఇప్పుడు రెండు పంటలు పండించే స్థాయికి చేరుకుందని చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతుల సమస్యలను గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మద్దతు ధర ఉన్నప్పటికీ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఆలస్యంగా ప్రారంభించడం వల్ల రైతులు దళారులకు తక్కువ ధరకు పంట అమ్ముకోవాల్సి వచ్చిందని విమర్శించారు. రైతుల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధి చూపడం లేదని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు వల్లే సిద్దిపేటలో వ్యవసాయం అభివృద్ధి చెందిందని హరీశ్ రావు పేర్కొన్నారు. ఒకప్పుడు కరువుతో ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రాంతం ఇప్పుడు రెండు పంటలు పండించే స్థాయికి చేరుకుందని చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతుల సమస్యలను గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం



**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక**

నంద్యాల జిల్లా మండలం ఉగాది పండుగ సందర్భంగా వచ్చే భక్తులకు ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు గురికాకుండా ఎందుకు వారికి ఉచిత మంచిగా పంపిణీ చేస్తే బాగుంటుందని నా ఉద్దేశంతోగడివేముల మూల పెద్దమ్మ జాతరలో మజ్జిగవితరణ గడివేముల గ్రామంలో వెలిసిన మూల పెద్దమ్మ జాతరకు వచ్చిన భక్తదులకు ఉచిత మాజ్జిగ పంపిణి చేసారు ఈ కార్యక్రమం లో ద్వారం శ్రీనివాసరెడ్డి మంజుల వెంకట రమణ జగదీషరయ్య ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయం జరగకపోతే ఆమరణ నిరాహారదీక్షకు సిద్ధం - గొర్లమంద సత్యనారాయణ



**పోరుమామిళ్ల మార్చి 21 పల్లె వెలుగు**

పోరుమామిళ్ల నివాసి గొర్లమంద సత్య నారాయణ తనకు వైశ్య సంఘంలో మరియు అమ్మవారి శాలలో జరిగిన అవమానం గురించి, పడిన బాధల గురించి వాపోతూ...విశ్వనాధుల ప్రసాద్, గుబ్బా చంద్రశేఖర్, తులసి సుధాకర్, కట్టమూరి శిరీష్, మిట్టా సుధాకర్ వీళ్ల మీద ఎస్ఐ, సీఐ, జిల్లా ఎస్ పి గారు చట్టపరంగా చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయాలని విలేకరుల సమావేశంలో కోరారు....ఇప్పటికే జిల్లా ఎస్ పి దృష్టికి, రాష్ట్ర డిజిపి దృష్టికి కూడా తీసుకుపోయానని, ఈనెల 25 తేదీ లోపల నాకు న్యాయం జరగకపోతే ఈ నెల 26 న ఆమరణ నిరాహార దీక్షకు కూర్చుంటానని గొర్లమంద సత్యనారాయణ అంటున్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

**పోరుమామిళ్లమార్చి 21 (పల్లె వెలుగు).**



పోరుమామిళ్ల పట్టణంలోని పొట్టి శ్రీరాములు వీధిలో నూతనంగా మంజూరైన సిసి రోడ్డు నిర్మాణ పనులను శనివారం బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు సీతా వెంకటసుబ్బయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు టెంకాయ కొట్టి మరమత్తు పనులను ప్రారంభించారు. అనంతరం వారిని టిడిపి నాయకుడు గాలి మురళి ఆధ్వర్యంలో శాలువా పూలమాలతో సత్కరించారు. వారు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రతి వీధి సస్యశ్యామలంగా ఉండాలని ఉద్దేశంతో నూతన సీసీ రోడ్డులను మంజూరు చేసిందన్నారు. ప్రజాభివృద్ధి కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసిహిమామ్ హుస్సేన్, గాలి మురళి, శంకర్ రెడ్డి, జనార్ధన్, ప్రొఫెసర్ భాష,మౌలాలి, నాగరాజు శెట్టి, టీడీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు, పాల్గొన్నారు.

## 'నాకు నయనతార కావాలి.. నా కల నెరవేరుస్తారా'-ఎంపీ వివాదాస్పద వ్యాఖ్యలు



డీఎంకే అధినేత, సీఎం స్టాలిన్ లక్ష్యంగా విమర్శనాస్త్రాలు ఎక్కుపెట్టిన అన్నాడీఎంకే ఎంపీ షణ్ముగన్ మాటల మధ్యలో నోరు జారారు. తమిళనాడులో ఎన్నికల షెడ్యూల్ రావడంతో రాష్ట్రంలో ఒక్కసారిగా రాజకీయం వేడెక్కింది. ప్రత్యర్థులను విమర్శించే క్రమంలో కొందరు నాయకులు తమ నోటికొచ్చింది మాట్లాడి వివాదాల్లో నిలుస్తున్నారు. డీఎంకే అధినేత, సీఎం స్టాలిన్ లక్ష్యంగా విమర్శనాస్త్రాలు ఎక్కుపెట్టిన అన్నాడీఎంకే ఎంపీ షణ్ముగన్ మాటల మధ్యలో నోరు జారారు. 'నాకు నయనతార కావాలి. నా కల నేరవేరుస్తారా?' అని ఆయన స్టాలిన్‌ను ప్రశ్నించడం తీవ్ర దుమారం రేపుతోంది.

## వాటా పెంపునకు ఉద్యమ బాట



పల్లె వెలుగు

దేశంలో శతాబ్దాలుగా సామాజిక అణిచివేతకు గురైన దళితులు దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా రాజ్యాంగపరమైన రక్షణను పూర్తిస్థాయిలో పొందలేకపోతున్నారు. ఈ దేశ మూలవాసులైన దళితులకు అన్నిరంగాల్లోనూ తీరని అన్యాయం జరుగుతున్నదని దళిత సంఘాల నేతలు అభిప్రాయపడుతున్నారు. దేశంలో శతాబ్దాలుగా సామాజిక అణిచివేతకు గురైన దళితులు దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా రాజ్యాంగపరమైన రక్షణను పూర్తిస్థాయిలో పొందలేకపోతున్నారు. ఈ దేశ మూలవాసులైన దళితులకు అన్నిరంగాల్లోనూ తీరని అన్యాయం జరుగుతున్నదని దళిత సంఘాల నేతలు అభిప్రాయపడుతున్నారు. స్వాతంత్ర్యానంతరం మహనీయుడు అంబేద్కర్ కృషికి తోడు, ఆయన ఆలోచన విధానానికి కొనసాగింపుగా వివిధ దళిత సంఘాలు దళిత సమాజంలో కొంత చైతన్యాన్ని తీసుకురాగలిగినా, వివక్ష, అంటరానితనం, సామాజిక అసమానతలు నేటికీ సమాజంలో కొనసాగుతుండటం బాధాకరం. దళితులు అట్టడుగు సమూహంగా తమ వెనుకబాటుతనాన్ని జయించడం కోసం ఇంకా పోరాడుతూనే ఉన్నారు. దాడులు, మహిళలపై లైంగిక వేధింపులు దేశంలో ఇప్పటికీ కొనసాగుతూనే ఉన్నాయి. దేశంలో పంచమజాతి వారు అనే పేరుతో కుల ఆధారిత వివక్షను అనుభవిస్తూ, శారీరక హింసతోపాటు, సామాజిక వెలివేతకు గురై ఎన్నో దురాగతాలను కూడా ఎదుర్కొంటున్నారు. దళితులకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో తోడ్పాటును అందించడానికి రాజ్యాంగబద్ధంగా రిజర్వేషన్‌లను కల్పించారు. ఉమ్మడిగా రిజర్వేషన్ అమలు విధానం వల్ల ఎస్సీల్లోని అత్యంత వెనుకబాటు తనానికి గురైన అత్యల్ప సంఖ్యాక ఉప కులాలు మాదిగల పోరాట విజయంతో ఉమ్మడి రిజర్వేషన్‌ల విధానానికి స్వస్తి పలికి ఎవరికి వారుగా అభివృద్ధి పథం వైపు (కులాల వారీగా జనాభా దామాషా ప్రకారం వచ్చిన రిజర్వేషన్ వాటాతో) పయనించడానికి వర్గీకరణ ఎంతో మేలు చేకూర్చుతుంది. రాజ్యాంగం అమల్లోకి వచ్చి సుమారు ఎనిమిది దశాబ్దాలు కావస్తున్నా అప్పటి జనాభాకు అనుగుణంగా దళితులకు రా జ్యాంగబద్ధంగా కల్పించిన 15% రిజర్వేషన్లు మాత్రమే ఇప్పటికే కొనసాగించడాన్ని ఎంతోమంది ప్రశ్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో పెరిగిన జనాభాకు అనుగుణంగా ఎస్సీల రిజర్వేషన్లను 20 శాతానికి పెంచాలని డిమాండ్ చేస్తూ, మరో మానవత్వ ఉద్యమానికి దళిత సంఘాలు సమాయత్తమవడం మనుగడ కోసం పోరాటంగానే చూడాలి. ఒక సమూహాన్ని అనేక తరాలుగా విద్యకు దూరంగా ఉంచడం అంటే సమాజంలో మనుషులుగా బతికే హక్కును దూరం చేయడమే. ఇలాంటి వ్యవస్థలో దళితుల దయనీయ స్థితిని, వెనుకబాటుతనాన్ని అధిగమించడానికి దళితులు చదువు వైపు పయనిస్తూ, రిజర్వేషన్‌లను ఆసరాగా చేసుకొని తమను తాము మనుషులుగా సంస్కరించుకునే పనిలో పడ్డారని గ్రహించాలి. ఈ తరుణంలో 'మేమెంతో మాకు అంత వాటా' అనే నినాదంతో దళిత సంఘాలు, మరీ ముఖ్యంగా చదువుకున్న దళిత యువత ఉద్యమబాట పట్టాలనుకోవడం పాలకులు 'అధికారం' అనే అద్దంలో నుంచి కాకుండా, 'మానవత్వం' అనే కోణంలో చూడాలి. నిశ్శబ్దంలో నుంచి నిప్పుకణికలు పుట్టేలా.. మలిదశ తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో దళిత యువత రిజర్వేషన్‌ల పెంపు కోసం మరో మానవత్వ యుద్ధానికి సిద్ధపడటం హర్షించదగ్గ పరిణామం. తెలంగాణ వ్యాప్తంగా సభలు, సమావేశలు, రథయాత్రలకు కూడా ప్రణాళికలకు రచిస్తూ, కార్య సాధనకు కదనరంగాన తమ జాతిని నిలుపడానికి పలు దళిత సంఘాలు ప్రయత్నాలు ప్రారంభించాయి. కులాలవారీగా జనాభాను సమాయత్తం చేయడానికి అంబేద్కర్ జయంతిని ఎంచుకోవడం, అది రాష్ట్రంలో మరో మానవత్వ ఉద్యమానికి నాంది పలికే రోజు కావడం అనివార్యంగా కనిపిస్తున్నది. ఉమ్మడి రిజర్వేషన్ల పెంపు కోసం ఐక్య ఉద్యమాలకు సిద్ధపడటమా? లేదా ఎవరి వేదికల ద్వారా వాళ్లు ముందుకు వెళ్లడమా? అనే విషయంపై నిర్దిష్ట నిర్ణయానికి వచ్చిన తర్వాత ఉద్యమ కార్యాచరణను ప్రకటించాలని దళిత సంఘాల ప్రతినిధులు ఆలోచన చేస్తున్నట్టుగా తెలుస్తున్నది. రాజ్యాంగంలోని కొన్ని నిబంధనల ఆధారంగా వివక్ష, కులవృత్తుల నేపథ్యంలో సామాజిక వెనుకబాటుకు గురైన కులాలు లేదా సమూహాలకు రిజర్వేషన్ కల్పించారు. రిజర్వేషన్‌లు స్వాతంత్ర్యం రాక ముందే కుల వ్యవస్థలో అంటరాని బతుకుల వల్ల ఏర్పడ్డ తమ వెనుకబాటును పోగొట్టుకోవడం కోసం వివిధ వర్గాల నుంచి డిమాండ్లు రావడంతో 1881-1891 మధ్య కాలంలో కొల్హాపూర్ సంస్థానంలో అప్పటి పాలక రాజు ఛత్రపతి సాహూజీ మహారాజ్ దేశంలో మొదటిసారి రిజర్వేషన్‌ల ప్రక్రియ మొదలుపెట్టి 1902లో అమల్లోకి తీసుకువచ్చారు. అంతే తప్ప ఈ రిజర్వేషన్లు ఇప్పటికిప్పుడు ప్రత్యేకంగా ఎవరో కల్పిస్తున్న ప్రత్యేక వసతులు ఏమీ కావు. తమిళనాడులో మొత్తం 69 శాతం రిజర్వేషన్ అమలులో ఉండగా, అందులో దళితులకు 18 శాతం రిజర్వేషన్ అమలు చేస్తున్నారు. కొన్ని నిబంధనల ఆధారంగా వివక్ష, కులవృత్తుల నేపథ్యంలో సామాజిక వెనుకబాటుకు గురైన కులాలు లేదా సమూహాలకు రిజర్వేషన్ కల్పించారు. రిజర్వేషన్‌లు స్వాతంత్ర్యం రాక ముందే కుల వ్యవస్థలో దీనిని 1994 నాటి 76వ రాజ్యాంగ సవరణ ద్వారా అమల్లోకి తెచ్చారు. కర్నాటకలో మొత్తం 56 శాతం రిజర్వేషన్ అమలవుతుండగా, ఎస్సీలకు 17 శాతం రిజర్వేషన్ అందజేస్తున్నారు. పంజాబ్‌లో ఎస్సీలకు 25 శాతం వాటా దక్కుతున్నది. తెలంగాణలో కూడా పెరిగిన జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు పెంచాల్సిన ఇదే డిమాండ్ తో దళిత సంఘాలు ఉద్యమ బాట పడుతున్నాయి. పాలకులు ఇతర రాష్ట్రాల్లో రిజర్వేషన్‌ల అమలును పరిశీలించి, మానవీయ కోణంలో ఎస్సీ రిజర్వేషన్‌ల పెంపు ఆవశ్యకతను గుర్తించాలి. అంబేద్కర్ అందించిన గుర్తింపు, సమానహక్కు పేదలకు దక్కాలంటే ప్రభుత్వాలు ప్రజల పక్షాన మానవత్వంతో పనిచేసినప్పుడే దేశంలలో మనుగడ కోసం ప్రజలు రోడ్డెక్కే పరిస్థితి ఉండదు.

# ఘనంగా ఈద్ వేడుకలు.. మీరాలం ఈద్గా వద్ద సందడి

**భారీ సంఖ్యలో ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు**

**భద్రతా ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించిన సీపీ**

**ప్రశాంతంగా ముగిసిన రంజాన్ నెలపై సంతృప్తి**

ఈద్ ఉల్ ఫితర్ పర్వదినాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ నగరంలోని మీరాలం ఈద్గా వద్ద ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. తెల్లవారుజామునే భక్తులు ఈద్గా ప్రాంగణానికి చేరుకుని నమాజ్‌లో పాల్గొన్నారు. పండుగ సందర్భంగా నగరమంతా ఆధ్యాత్మికతతో నిండిపోగా, భక్తులు పరస్పరం ఆలింగనం చేసుకుని ఈద్ శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ సోదరభావాన్ని చాటుకున్నారు. చిన్నారులు, పెద్దలు అందరూ పండుగ ఆనందంలో మునిగిపోయారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ ఈద్గా వద్ద భద్రతా ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగా భారీగా పోలీస్ బలగాలను మోహరించినట్లు తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణ నుంచి భక్తుల రాకపోకల వరకు అన్ని అంశాలను సమన్వయం చేస్తూ ప్రత్యేక ప్రణాళిక అమలు చేసినట్లు చెప్పారు. పోలీస్ సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వహించడంతో కార్యక్రమం ఎటువంటి అంతరాయం లేకుండా సాఫీగా కొనసాగింది. ప్రార్థనలు ముగిసిన అనంతరం సీపీ చిన్నారులకు చాక్లెట్లు పంపిణీ చేసి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. భక్తులతో సన్నిహితంగా ముచ్చటిస్తూ వారి ఆనందాన్ని పంచుకున్నారు. ముస్లిం సోదరులు సుఖసంతోషాలతో, శాంతి భద్రతలతో జీవించాలని ఆకాంక్షించారు. పండుగ సందర్భంగా ప్రజల మధ్య సామరస్య వాతావరణం నెలకొనడం సంతోషకరమని తెలిపారు. రంజాన్ మాసమంతా నగరంలో ప్రశాంత వాతావరణం నెలకొనడం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఉపవాసాలు, ప్రార్థనలు, షాపింగ్ కార్యక్రమాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరిగేలా ముందస్తుగా అన్ని చర్యలు తీసుకున్నామని వివరించారు. ప్రజలు పోలీసులకు అందించిన సహకారం వల్లే ఈద్ వేడుకలు విజయవంతంగా నిర్వహించగలిగామని ఆయన పేర్కొన్నారు. మత పెద్దలు, వ్యాపారులు, ప్రజలు అందరూ బాధ్యతతో వ్యవహరించడం ప్రశంసనీయం అని అన్నారు. ఈ




కార్యక్రమంలో పలువురు ఉన్నత పోలీస్ అధికారులు పాల్గొన్నారు. నగరంలోని వివిధ ప్రాంతాల్లో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ వేడుకలు సజావుగా జరిగేలా కృషి చేశారు. పండుగ ఏర్పాట్లలో సహకరించిన అన్ని విభాగాలకు సీపీ ధన్యవాదాలు తెలిపారు. మొత్తంగా ఈద్ వేడుకలు హైదరాబాద్ నగరంలో ఆనందోత్సాహాల మధ్య, శాంతియుత వాతావరణంలో విజయవంతంగా పూర్తయ్యాయి.భూక్య కౌసల్య, యువ నాయకులు మహేష్ ఆధ్వర్యంలో ఈద్గా వద్ద అన్ని ఏర్పాట్లు చేసి ప్రత్యేక దృష్టిని సారించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు సయ్యద్ సలీం, అధ్యక్షులు కరీం, మత పెద్దలు ఆసీఫ్ ఖలీల్, జాకీర్, ఫయాజ్, అబ్రార్, అస్రార్ మండీ, నిజాముద్దిన్, రి యాజ్, ఫక్రు, షాహెద్ మౌలానా, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫి ఉల్లా, కౌన్సిలర్‌లు తన్వీర్, తాహెర్, షేక్ జహీర్, మన్సూర్ బి, విజయ్ కుమార్, రాజేష్ రెడ్డి, భూక్య కౌసల్య, నాయకులు మొరిశెట్టి లక్షాది, అంజద్ అలీ, అబ్దుల్ రహీం, చాంద్ పాష, భారీ ఖాన్, భాష, జలీల్, అమీద్ ఖాన్, అయూబ్ ఖాన్, మస్తాన్, డాక్టర్ భాయ్, కరీం, ఫరూక్, జావిద్, ఆయా పార్టీల నాయకులు, పట్టణ ప్రముఖులు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దోచుకునేందుకు పంచుకునేందుకే కాంగ్రెస్ బడ్జెట్

పల్లె వెలుగు

-అన్ని రంగాలను విస్మరించిన లోపబూయిష్టమైన మోసపూరిత బడ్జెట్. -మాజీ రాజ్యసభ సభ్యులు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్యయాదవ్

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజాకంటకమైందని లోప బూయిష్టమైందని అంకెల గారడి చేశారు తప్ప ప్రజలకు మేలు చేసేలా బడ్జెట్ లేదని మాజీ రాజ్యసభ్యులు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్యయాదవ్ అన్నారు. శనివారం వారు విలేకరు సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలను నిలువునా మోసం చేస్తూ రూపొందించిన బడ్జెట్ అన్నారు. రియల్ ఎస్టేట్, ప్యూచర్ సిటీ పేరుతో కమీషన్లు తీసుకునేందుకు ఈ బడ్జెట్ ప్రవేశపెట్టారన్నారు. వ్యవసాయానికి, పేద బడుగు బలహీన వర్గాలతో పాటు యువత ఉపాధి కల్పనకు ఎలాంటి నిధులు కేటాయించలేదని ఏ వర్గానికి కూడా ఈ బడ్జెట్ న్యాయం చేయలేదన్నారు. ముఖ్యంగా ఆరు గ్యారంటీలకు కూడా నిధులు లేకుండా చేసి ప్రజలను వంచించే బడ్జెట్ ను కాంగ్రెస్ పార్టీ పెట్టిందన్నారు.బీసీలకు -42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పి మోసం చేసిందని బడ్జెట్లో బీసీలకు ఏటా 20వేల కోట్లు కేటాయిస్తామని చెప్పి మూడు బడ్జెట్లకు 60వేల కోట్లు కేటాయించాల్సి ఉండగా రూ.12వేల కోట్లు పెట్టి చేతులు దులుపుకుందన్నారు. యువతను, విద్యార్థులను నిలువునా మోసం చేశారని రైతులకు రైతు భరోసా 15 వేలు ఇస్తామని నేటి వరకు ఇవ్వలేదన్నారు. ఇలాంటి మోసపూరిత బడ్జెట్ ను మా రాజకీయ జీవితంలో ఎప్పుడు చూడలేదని కాంగ్రెస్ ప్రభుత్వానికి కాలం చెల్లిందని మూడేళ్ళు అయిందని ఇక ఉన్నది రెండు బడ్జెట్లు కాబట్టి వచ్చినవన్ని దోచుకుందాం పంచుకుందాం అన్న రీతిలో ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఇక్కడ ప్రజలకే దిక్కు లేదు అంటే రాహుల్ గాధీకి వెయ్యి కోట్లు ఇస్తామంటున్నాడని ఈ బడ్జెట్ ను బీఆర్ఎస్ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్ లు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం బడ్జెట్ పేరుతో ప్రజలను మరోసారి మోసగించిందన్నారు. ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి అదికారంలోకి వచ్చాక అన్ని వర్గాల ప్రజలను మరిచిందన్నారు. బీసీలకు లక్ష కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని రూ. 12వేల కోట్లు మాత్రమే కేటాయించిన ఈ ప్రభుత్వం బీసీలను ఏ విధంగా ఉద్దరిస్తుందో తేలిపోయిందన్నారు. పార్టీ పరంగా బీసీలకు రిజర్వేషన్లు ఇస్తామని ఇవ్వలేదని బీసీలకు మాయ మాటలు చెబుతూ మరోసారి మోసం చేసిన మిమ్మల్ని బీసీలు ఎన్నడు క్షమించరని అన్నారు. వ్యవసాయ రంగంతో బాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలతకు గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం బడ్జెట్ తగ్గించారన్నారు. ఇందిరమ్మ భీమా అని పెట్టారని ఇందిరమ్మ ఇళ్ళకే దిక్కులేదని, రైతులకు బోనస్. గిట్టుబాటు ధర, పెన్షనర్లకు పెన్షన్ పెంపు, మహిళలకు రూ. 2500లు, విద్యార్థినీలకు స్కూటీల ఊసే లేదన్నారు. యువతను, మహిళలను, అన్ని వర్గాలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ బడ్జెట్ ను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని బీఆర్ఎస్ తరపున దీన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళి కాంగ్రెస్ మోసాన్నిఎండగడుతామన్నారు. ఈ సమావేశంలో ఆత్మకూర్.ఎస్ మండల టీఆర్ఎస్ అధ్యక్షులు తూడి నర్సింహ్మారావు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఆకుల లవకుశ, బిఆర్ఎస్ నాయకులు శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్ లు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం బడ్జెట్ పేరుతో ప్రజలను మరోసారి మోసగించిందన్నారు. ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి అదికారంలోకి వచ్చాక అన్ని వర్గాల ప్రజలను మరిచిందన్నారు. బీసీలకు లక్ష కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని రూ. 12వేల కోట్లు మాత్రమే కేటాయించిన ఈ



ప్రభుత్వం బీసీలను ఏ విధంగా ఉద్దరిస్తుందో తేలిపోయిందన్నారు. పార్టీ పరంగా బీసీలకు రిజర్వేషన్లు ఇస్తామని ఇవ్వలేదని బీసీలకు మాయ మాటలు చెబుతూ మరోసారి మోసం చేసిన మిమ్మల్ని బీసీలు ఎన్నడు క్షమించరని అన్నారు. వ్యవసాయ రంగంతో బాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలతకు గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం బడ్జెట్ తగ్గించారన్నారు. ఇందిరమ్మ భీమా అని పెట్టారని ఇందిరమ్మ ఇళ్ళకే దిక్కులేదని, రైతులకు బోనస్. గిట్టుబాటు ధర, పెన్షనర్లకు పెన్షన్ పెంపు, మహిళలకు రూ. 2500లు, విద్యార్థినీలకు స్కూటీల ఊసే లేదన్నారు. యువతను, మహిళలను, అన్ని వర్గాలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ బడ్జెట్ ను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని బీఆర్ఎస్ తరపున దీన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళి కాంగ్రెస్ మోసాన్నిఎండగడుతామన్నారు. ఈ సమావేశంలో ఆత్మకూర్.ఎస్ మండల టీఆర్ఎస్ అధ్యక్షులు తూడి నర్సింహ్మారావు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఆకుల లవకుశ, బిఆర్ఎస్ నాయకులు శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.ప్రభుత్వం బీసీలను ఏ విధంగా ఉద్దరిస్తుందో తేలిపోయిందన్నారు. పార్టీ పరంగా బీసీలకు రిజర్వేషన్లు ఇస్తామని ఇవ్వలేదని బీసీలకు మాయ మాటలు చెబుతూ మరోసారి మోసం చేసిన మిమ్మల్ని బీసీలు ఎన్నడు క్షమించరని అన్నారు. ఇందిరమ్మ భీమా అని పెట్టారని ఇందిరమ్మ ఇళ్ళకే దిక్కులేదని, రైతులకు బోనస్. గిట్టుబాటు ధర, పెన్షనర్లకు పెన్షన్ పెంపు, మహిళలకు రూ. 2500లు, విద్యార్థినీలకు స్కూటీల ఊసే లేదన్నారు. యువతను, మహిళలను, అన్ని వర్గాలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ బడ్జెట్ ను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని బీఆర్ఎస్ తరపున దీన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళి కాంగ్రెస్ మోసాన్నిఎండగడుతామన్నారు. ఈ సమావేశంలో ఆత్మకూర్.ఎస్ మండల టీఆర్ఎస్ అధ్యక్షులు తూడి నర్సింహ్మారావు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఆకుల వ్యవసాయ రంగంతో బాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలతకు గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం బడ్జెట్ తగ్గించారన్నారు. ఇందిరమ్మ భీమా అని పెట్టారని ఇందిరమ్మ ఇళ్ళకే దిక్కులేదని, రైతులకు బోనస్. గిట్టుబాటు ధర, పెన్షనర్లకు పెన్షన్ పెంపు, మహిళలకు రూ. 2500లు, విద్యార్థినీలకు స్కూటీల ఊసే లేదన్నారు. రాహుల్ గాధీకి వెయ్యి కోట్లు ఇస్తామంటున్నాడని ఈ బడ్జెట్ ను బీఆర్ఎస్ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. యువతను, మహిళలను, అన్ని వర్గాలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ బడ్జెట్ ను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని బీఆర్ఎస్ తరపున దీన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళి కాంగ్రెస్ మోసాన్నిఎండగడుతామన్నారు. ఈ సమావేశంలో ఆత్మకూర్.ఎస్ మండల టీఆర్ఎస్ అధ్యక్షులు తూడి నర్సింహ్మారావు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఆకుల లవకుశ, బిఆర్ఎస్ నాయకులు శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్భాటపు బడ్జెట్‌లో మిగిలేది ఆయాసమే



పల్లె వెలుగు

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆర్భాటాలు, అంకెల గారడీతో సాగింది. కేటాయింపులు పెంచి చూపుతూ మాటలకు పరిమితమైంది. రెండున్నరేండ్ల పాలనలో వివిధ రంగాలు కుదేలయ్యాయి. రాష్ట్ర సొంత ఆదాయం పడిపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆర్భాటాలు, అంకెల గారడీతో సాగింది. కేటాయింపులు పెంచి చూపుతూ మాటలకు పరిమితమైంది. రెండున్నరేండ్ల పాలనలో వివిధ రంగాలు కుదేలయ్యాయి. రాష్ట్ర సొంత ఆదాయం పడిపోయింది. సంపద పెంచడం, పంచడం రెండూ లేవు. బీఆర్ఎస్ హయాంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, వ్యవసాయ వృద్ధి వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల చేతుల్లో డబ్బులు కనిపించేవి. కానీ నేడు ప్రతీ వర్గం ప్రజలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక సతమతమవుతున్నారు. మరి ప్రభుత్వం చెప్తున్న తలసరి ఆదాయం పెరిగిందన్న లెక్కలు విడ్డూరంగా కనిపిస్తున్నాయి. ప్రభుత్వం చూపుతున్న అంకెల్లో సంపద ఎవరి జేబుల్లోకి వెళ్లిందో కూడా ప్రభుత్వమే చెప్పాలి మరి! రాష్ట్ర ప్రభుత్వం 2026-27 సంవత్సరానికి రూ.3,24,234 కోట్లతో వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టింది. 2025-26లో ప్రభుత్వం రూ.3,04,965 కోట్లతో బడ్జెట్ పెట్టగా, కేటాయింపులు పెంచింది. ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులు గొప్పగా చెప్తున్నప్పటికీ వాటిని ఖర్చు పెట్టడంలేదు. 2024-25 బడ్జెట్‌ను రూ.2.91 లక్షల కోట్లతో ప్రవేశపెట్టిన ప్రభుత్వం, అందులో రూ.70వేల కోట్లను ఖర్చు చేయలేదు. ఈ విషయాన్ని 2025-26 బడ్జెట్ సమయంలో ఉపముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టివిక్రమార్క ప్రకటించారు. బడ్జెట్‌లో రూ.70 వేల కోట్లు ఖర్చుపెట్టలేదంటే అది చాలా పెద్ద వైఫల్యమే. ఏదో ఒకటి ముందు చెప్పేద్దాం, ఖర్చు సంగతి తర్వాత చూద్దాంలే అన్నట్టుగా కాంగ్రెస్ పాలకులు వ్యవహరిస్తున్నారు. అంకెలు ఆడంబరంగా, చేతలు దిగదుడుపుగా ఉంటున్నాయి. తలసరి ఆదాయం విషయానికి వస్తే ప్రభుత్వం రూ.4,18,931 అని చెప్పింది. నిరుడు కంటే పెరిగినట్టు పేర్కొన్నది. కానీ మరోవైపు ద్రవ్యోల్బణం చాలా తక్కువగా ఉన్నది. నిజంగానే ప్రజల తలసరి ఆదాయం పెరిగినట్టయితే కొనుగోలు శక్తి పెరగాలి. కానీ పరిస్థితి అలా ఎందుకు లేదు? పోయిన సంవత్సరం కొన్ని నెలలపాటు ద్రవ్యోల్బణం మైనస్‌లోకి కూడా వెళ్లింది.కేసీఆర్ హయాంలో గ్రామీణ ప్రాంతాలు సుభిక్షంగా ఉన్నాయి. వ్యవసాయం బ్రహ్మాండంగా అభివృద్ధి చెందింది. సంపద సృష్టి, పంపి ణీ జరిగాయి. మెరుగైన సంక్షేమ పథకాలు అమలయ్యాయి. ప్రజల వద్ద డబ్బులు ఉండేవి. గ్రామీణ ప్రాంతాల్లో కొనుగోలు శక్తి మెరుగ్గా ఉన్నది. అంటే ద్రవ్యోల్బణం పెరిగింది. రాష్ట్ర అభివృద్ధిలో ఇదొక పాజిటివ్ పాయింట్ సూచిక. 5-6 శాతం ద్రవ్యోల్బణం పెరిగితే చాలా సానూకాల అంశమే. కేసీఆర్ హయాంలో సంపద సృష్టించి, పేదలకు పంచారు. అందుకే గ్రామీణ, పట్టణ ప్రాంతాలు అనే తేడా లేకుండా ప్రజల కొనుగోలు శక్తి పెరిగింది. కానీ కాంగ్రెస్ పాలనలో సంక్షేమం కుంటుపడింది. పెరిగిన సంపద సామాన్య ప్రజల చేతిలోకి కాకుండా కొద్దిమంది చేతిలోకి వెళ్లిందని, మెజారిటీ జనాలకు పంపిణీ జరగలేదని స్పష్టమవుతున్నది. ఇదే కదా బడేభాయ్ మోదీ, చోటేభాయ్ రేవంత్‌రెడ్డి తరహా పాలన. సంక్షేమం అంటే గిట్టదు. అదానీ లాంటి బడా వ్యాపారవేత్తలకు దోచిపెట్టడం అంటేనే నచ్చే వాళ్లకు పేదలకు సంక్షేమ ఫలాలు పంచడం నచ్చదు. కేసీఆర్ పాలనలో సంపదను పేదలకు పంపిణీ చేశారు. అందుకే మోదీకి, రేవంత్‌కు కేసీఆర్‌పై కోపం. వాళ్ల లెక్కలో సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టాలి గానీ పేదలకు పంచకూడదు. కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు భారీగా తెచ్చుకుంటున్నామని భట్టివిక్రమార్క చెప్పారు. సఖ్యతగా ఉండటం వల్లనే ఇది సాధ్యమైందని అన్నారు. కానీ అది సఖ్యత కాదు, లాలూచీ. మోదీ మాట ప్రకారం అదానీ కోసం రేవంత్‌రెడ్డి సేవ చేస్తున్నారు. అదానీ వ్యాపారాలకు రేవంత్ గేట్లు తెరుస్తుంటే మోదీ సఖ్యతగా ఉంటున్నారు. రాష్ట్రంలో అదానీ దోపిడీ వ్యాపారానికి కేసీఆర్ గేట్లు తెరవలేదు. అందుకే ఆయన పట్ల మోదీకి కోపం. దేశ సంపదను ప్రధాని మోదీ కార్పొరేట్లకు, ముఖ్యంగా అదానీకి దోచిపెడుతున్నారని లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ విమర్శిస్తారు. కానీ కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో జరుగుతున్న దోపిడీని గుర్తించడంలేదు. కేంద్ర ప్రభుత్వంతో తమతో సఖ్యత ఉన్నదని రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు చెప్పుకొంటున్నారు. ప్రభుత్వం మరో విచిత్రమైన వాదన వినిపించింది. వ్యవసాయ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను రీజినల్ రింగ్‌రోడ్డు బయటకు తీసుకెళ్తామని భట్టి తన ప్రసంగంలో పేర్కొన్నారు. సాధారణంగా వ్యవసాయ, ఆహార ఉత్పత్తులు జిల్లాల్లో ఉంటాయి. వీటి కోసం పరిశ్రమలు జిల్లాల్లో స్థానికంగానే ఉండాలి. తెలంగాణ మొత్తం ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల వికేంద్రీకరణ జరగాలి. కానీ ఆర్ఆర్ఆర్ అవతల ఒకేచోట పరిశ్రమలు పెడుతామని చెప్పడం విడ్డూరం. నగరంలో ఎక్కడపడితే అక్కడ ఫార్మా పరిశ్రమలు ఉంటే కాలుష్యం పెరిగిపోతుంది. కాలుష్య నియంత్రణ కష్టం. కాబట్టి ఫార్మా పరిశ్రమలు ఒకే చోట ఉండాలని, కాలుష్య నియంత్రణకు మెరుగైన చర్యలు తీసుకోవాలని కేసీఆర్ ప్రభుత్వం ప్రణాళికలు రచించింది.ఫార్మాసిటీ కోసం భూములు సేకరించింది. రేవంత్‌రెడ్డి మాత్రం వికేంద్రీకరణ జరగాల్సిన ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఒకేచోట, ఒకేచోట ఉండాల్సిన ఫార్మా పరిశ్రమలను ఏడెనిమిది చోట్ల ఏర్పాటు చేస్తామని వింత విధానాలను తెరపైకి తీసుకొస్తున్నారు. ప్రభుత్వం రైతు భరోసా కోసం రూ.18వేల కోట్లు ఇస్తామని బడ్జెట్‌లో చెప్పింది. కానీ ఇప్పటికే రెండుసార్లు ఎగ్గొట్టింది. ఎలాగూ ఇచ్చేది లేదని ప్రభుత్వానికి తెలుసు కాబట్టి, బడ్జెట్‌లో ఊరికే చెప్పినట్టు కనిపిస్తున్నది. రుణమాఫీ విషయంలోనూ రైతులను కాంగ్రెస్ మోసం చేసింది. ఇక ఆరు గ్యారెంటీల కోసం రూ.50,713 కోట్లు వెచ్చిస్తామని ప్రభుత్వం తెలిపింది. కానీ ఇప్పటివరకు మహిళలకు ఉచిత బస్సు మినహా ఆరు గ్యారెంటీల్లో ఒక్క స్కీమ్ కూడా అమలు కావడంలేదు. అమలు కాని పథకాల పేరుతో కేటాయింపులు చేయడంలో అర్థంలేదు. ఆరు గ్యారెంటీలు ఎప్పుడు అమలు చేస్తారంటూ నిలదీస్తున్న ప్రజల పట్ల సర్కార్ పరిహాసం చేసినట్టు జనం ముఖం మీద వెక్కిరించినట్టు అనిపిస్తునది. గ్యారెంటీలు అమలు చేయాలని ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే, వాటికి చట్టబద్ధత కల్పించాలని బీఆర్ఎస్ సభ్యులు అసెంబ్లీలో డిమాండ్ చేసినప్పుడు పాలక పెద్దలు ఎందుకు అంగీకరించలేదు? అంటే ఆరు గ్యారెంటీలు, వాకి కేటాయింపులు అన్నీ ఉత్తముచ్చట్లే. ప్రాజెక్టుల్లో పూడికలు తీస్తున్నామని భట్టి చెప్పారు. అది పూడిక తీయడం కాదు. ఇసుక తవ్వకొని దందాలు చేయడం. పిల్లర్లకు దగ్గరలో ఇసుక తవ్వకాలు చేపట్టకూడదు. కానీ వందలాది లారీలతో ప్రమాదకరంగా ఇసుక తవ్వకాలు చేపడుతున్నారు. పూడికలు తీయాల్సింది చెరువులకు. కానీ ప్రభుత్వం ఇసుక మాఫియాకు కొమ్ముకాసినట్టుగా వ్యవహరిస్తున్నది. చెరువులు ఎండిపోయి, భూగర్భ జలాలు అడుగంటిపోయాయి. ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీముబారక్‌లో తులం బంగారం ప్రస్తావన మభ్యపెట్టే మాటలు ఇంకా చెప్తున్నది. బడ్జెట్‌లో నిరుద్యోగ భృతి ప్రస్తావన లేదు. ఇప్పటివరకు 67 వేల మందికి నియామకపత్రాలు ఇచ్చామని భట్టివిక్రమార్క చాలా అద్భుతమైన విషయం చెప్పారు. భట్టి చెప్పిన వాటటిలో ఇదొక్కటి మాత్రం ముమ్మాటికీ నిజం. ఎందుకంటే ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చి, పరీక్షలు నిర్వహిం చి, ఫలితాలు వెల్లడించింది కేసీఆర్ హయాం లోనే. కాంగ్రెస్ ప్రభుత్వం నియామకపత్రాలు మాత్రమే ఇచ్చింది. కానీ మొత్తం తమ ఖాతా లో వేసుకొనేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నది. ఇప్పుడు మళ్లీ లక్ష ఉద్యోగాలు ఇస్తామని మాయమాటలు చెప్తున్నది. 2 లక్షల ఉద్యోగాల కథ కంచికిపోయింది. కొత్తగా లక్ష ఉద్యోగాల కథ కూడా అరచేతిలో వైకుంఠమే. కేసీఆర్ హయాంలో స్టేట్ ఓన్ ట్యాక్స్ రెవెన్యూ (ఎస్వోటీఆర్) గణనీయంగా పెరిగింది. అది 2014-15 రూ.29,288 కోట్లు ఉండగా 2022-23 రూ.లక్ష కోట్ల పైచీలుకు పెరిగింది. అంటే ఏటా 18 శాతానికి పైగా వృద్ధి చెందింది. కాళేశ్వరం, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, వ్యవసాయ స్థిరీకరణ, పంటల దిగుబడి, సంక్షేమం వంటి మెరుగైన పథకాల వల్లనే ఇదంతా సాధ్యమైంది. ఇక కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర ఆదాయం పడిపోతున్నది. విద్యారంగానికి 18 శాతం కేటాయించాలని విద్యా కమిషన్ ఆర్భాటంగా నివేదికలో చెప్పింది. కానీ ప్రభు త్వం 8 శాతమే కేటాయించింది. ఖర్చు చేసేది ఎంతనో! ఇలా కాంగ్రెస్ హయాంలో కుదేలైన రంగాలు ఎన్నో. రియల్ ఎస్టేట్ పడిపోయింది. ఐటీ రంగంలోనూ హైదరాబాద్ వెనుకబడింది. కేసీఆర్ హయాంలో అప్పులపై కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తున్నది. బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.8 లక్షల కోట్లకు పైగా అప్పు తెచ్చిందని అడ్డగోలు ప్రచారం చేస్తున్నది. కేంద్రం పార్లమెంట్‌లో చెప్పిన లెక్కల ప్రకారమే కేసీఆర్ పాలన పూర్తయ్యే నాటికి రాష్ట్ర మొత్తం అప్పు రూ.3.5 లక్షల కోట్లు. ఇందులో ఉమ్మడి రాష్ట్రం నుంచి వాటాగా వచ్చిన అప్పు రూ.70 వేల కోట్లు. కేసీఆర్ పాలనలో అప్పు రూ. 2.8 లక్షల కోట్లు. మరి కాంగ్రెస్ నేతలు చెప్తున్న రూ.8 లక్షల కోట్ల లెక్కకఎక్కడిది? రెండున్నరేండ్లలో కాంగ్రెస్ సర్కార్ చేసిన అప్పు రూ.3.47 లక్షల కోట్లు. కేసీఆర్ చేసిన అప్పుతో అభివృద్ధి ప్రాజెక్టులు, సంక్షేమ పథకాలు చేపట్టారు. రెండేండ్లలోనే భారీగా అప్పు తెచ్చి, రేవంత్ చేసిన పనేంటి? ఒక్కటైనా ఉన్నదా? కాబట్టి భట్టి ఆర్భాటంగా, కవితాత్మకంగా చదివిన బడ్జెట్ లెక్కలు అమలయ్యేది లేదు, ఆయాసమే మిగిలిపోతుంది.వాటికి చట్టబద్ధత కల్పించాలని బీఆర్ఎస్ సభ్యులు అసెంబ్లీలో డిమాండ్ చేసినప్పుడు పాలక పెద్దలు ఎందుకు అంగీకరించలేదు? అంటే ఆరు గ్యారెంటీలు, వాకి కేటాయింపులు అన్నీ ఉత్తముచ్చట్లే. ప్రాజెక్టుల్లో పూడికలు తీస్తున్నామని భట్టి చెప్పారు. అది పూడిక తీయడం కాదు. ఇసుక తవ్వకొని దందాలు చేయడం. పిల్లర్లకు దగ్గరలో ఇసుక తవ్వకాలు చేపట్టకూడదు. కానీ వందలాది లారీలతో ప్రమాదకరంగా ఇసుక తవ్వకాలు చేపడుతున్నారు. పూడికలు తీయాల్సింది చెరువులకు. కానీ ప్రభుత్వం ఇసుక మాఫియాకు కొమ్ముకాసినట్టుగా వ్యవహరిస్తున్నది. చెరువులు ఎండిపోయి, భూగర్భ జలాలు అడుగంటిపోయాయి. ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీముబారక్‌లో తులం బంగారం ప్రస్తావన మభ్యపెట్టే మాటలు ఇంకా చెప్తున్నది. బడ్జెట్‌లో నిరుద్యోగ భృతి ప్రస్తావన లేదు. ఇప్పటివరకు 67 వేల మందికి నియామకపత్రాలు ఇచ్చామని భట్టివిక్రమార్క చాలా అద్భుతమైన విషయం చెప్పారు. భట్టి చెప్పిన వాటటిలో ఇదొక్కటి మాత్రం ముమ్మాటికీ నిజం. ఎందుకంటే ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చి, పరీక్షలు నిర్వహిం చి, ఫలితాలు వెల్లడించింది కేసీఆర్ హయాం లోనే. కాంగ్రెస్ ప్రభుత్వం నియామకపత్రాలు మాత్రమే ఇచ్చింది. కానీ మొత్తం తమ ఖాతా లో వేసుకొనేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నది. ఇప్పుడు మళ్లీ లక్ష ఉద్యోగాలు ఇస్తామని మాయమాటలు చెప్తున్నది. 2 లక్షల ఉద్యోగాల కథ కంచికిపోయింది. కొత్తగా లక్ష ఉద్యోగాల కథ కూడా అరచేతిలో వైకుంఠమే. కేసీఆర్ హయాంలో స్టేట్ ఓన్ ట్యాక్స్ రెవెన్యూ (ఎస్వోటీఆర్) గణనీయంగా పెరిగింది. అది 2014-15 రూ.29,288 కోట్లు ఉండగా 2022-23 రూ.లక్ష కోట్ల పైచీలుకు పెరిగింది. అంటే ఏటా 18 శాతానికి పైగా వృద్ధి చెందింది. కాళేశ్వరం, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, వ్యవసాయ స్థిరీకరణ, పంటల దిగుబడి, సంక్షేమం వంటి మెరుగైన పథకాల వల్లనే ఇదంతా సాధ్యమైంది. ఇక కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర ఆదాయం పడిపోతున్నది. విద్యారంగానికి 18 శాతం కేటాయించాలని విద్యా కమిషన్ ఆర్భాటంగా నివేదికలో చెప్పింది. కానీ ప్రభు త్వం 8 శాతమే కేటాయించింది. ఖర్చు చేసేది ఎంతనో! ఇలా కాంగ్రెస్ హయాంలో కుదేలైన రంగాలు ఎన్నో. రియల్ ఎస్టేట్ పడిపోయింది. ఐటీ రంగంలోనూ హైదరాబాద్ వెనుకబడింది. కేసీఆర్ హయాంలో అప్పులపై కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తున్నది. కాలుష్య నియంత్రణకు మెరుగైన చర్యలు తీసుకోవాలని కేసీఆర్ ప్రభుత్వం ప్రణాళికలు రచించింది.ఫార్మాసిటీ కోసం భూములు సేకరించింది. రేవంత్‌రెడ్డి మాత్రం వికేంద్రీకరణ జరగాల్సిన ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఒకేచోట, ఒకేచోట ఉండాల్సిన ఫార్మా పరిశ్రమలను ఏడెనిమిది చోట్ల ఏర్పాటు చేస్తామని వింత విధానాలను తెరపైకి తీసుకొస్తున్నారు. ప్రభుత్వం రైతు భరోసా కోసం రూ.18వేల కోట్లు ఇస్తామని బడ్జెట్‌లో చెప్పింది. కానీ ఇప్పటికే రెండుసార్లు బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.8 లక్షల కోట్లకు పైగా అప్పు తెచ్చిందని అడ్డగోలు ప్రచారం చేస్తున్నది. కేంద్రం పార్లమెంట్‌లో చెప్పిన లెక్కల ప్రకారమే కేసీఆర్ పాలన పూర్తయ్యే నాటికి రాష్ట్ర మొత్తం అప్పు రూ.3.5 లక్షల కోట్లు. ఇందులో ఉమ్మడి రాష్ట్రం నుంచి వాటాగా వచ్చిన అప్పు రూ.70 వేల కోట్లు. కేసీఆర్ పాలనలో అప్పు రూ. 2.8 లక్షల కోట్లు. మరి కాంగ్రెస్ నేతలు చెప్తున్న రూ.8 లక్షల కోట్ల లెక్కకఎక్కడిది? రెండున్నరేండ్లలో కాంగ్రెస్ సర్కార్ చేసిన అప్పు రూ.3.47 లక్షల కోట్లు. కేసీఆర్ చేసిన అప్పుతో అభివృద్ధి ప్రాజెక్టులు, సంక్షేమ పథకాలు చేపట్టారు. రెండేండ్లలోనే భారీగా అప్పు తెచ్చి, రేవంత్ చేసిన పనేంటి? ఒక్కటైనా ఉన్నదా? కాబట్టి భట్టి ఆర్భాటంగా, కవితాత్మకంగా చదివిన బడ్జెట్ లెక్కలు అమలయ్యేది లేదు, ఆయాసమే మిగిలిపోతుంది.

## అంగడి ఆదాయం.. కొందరికి భోజ్యం



పల్లె వెలుగు

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ప్రతి శుక్రవారం జరిగే వార సంత(అంగడి)కి ప్రత్యేకత ఉంది. చుట్టూ 40కిలోమీటర్ల పరిధిలో ఇంత పెద్ద అంగడి మరెక్కడా జరగదు. ఇక్కడికి హుస్నాబాద్ మం డలం నుంచే కాకుండా చుట్టుపక్కల మండలాలు, ఇతర జిల్లాల వారు వచ్చి పశువులు, మేకలు, గొర్రెలు, కూరగాయలు, ఇతర వస్తువులు కొనుగోలు, అమ్మకాలు చేస్తుంటారు. హుస్నాబాద్ అంగడి వేలం రూ.కోటి దాటేనా..గతేడాది అధికారులు, కాంట్రాక్టర్, పాలకవర్గం కుమ్మక్కుతో రూ.28 లక్షలు తగ్గుముఖం 2024-25లో అంగడి వేలం రూ.1. 20 కోట్ల ఆదాయం 2025-26లో రూ.92.20 లక్షలకు పరిమితం ఆదాయం పెంచడంలో పాలకవర్గం, అధికారులు విఫలం అంగడిలో సౌకర్యాలు కరువునేడు హుస్నాబాద్‌లో వేలం పాట సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ప్రతి శుక్రవారం జరిగే వార సంత(అంగడి)కి ప్రత్యేకత ఉంది. చుట్టూ 40కిలోమీటర్ల పరిధిలో ఇంత పెద్ద అంగడి మరెక్కడా జరగదు. ఇక్కడికి హుస్నాబాద్ మం డలం నుంచే కాకుండా చుట్టుపక్కల మండలాలు, ఇతర జిల్లాల వారు వచ్చి పశువులు, మేకలు, గొర్రెలు, కూరగాయలు, ఇతర వస్తువులు కొనుగోలు, అమ్మకాలు చేస్తుంటారు. పశువుల సంత ఇక్కడి ప్రత్యేకతగా చెప్పవచ్చు. ఈ అంగడి ఏర్పడినప్పటి నుంచి దినదినాభివృద్ధి చెందుతున్నది. శుక్రవారం వచ్చిందంటే హుస్నాబాద్ పట్టణంలో దుకాణాలు, పశువులు, ఇతర సామగ్రికి సంబంధించిన షాపు లు, వాహనాలు తదితరాలతో పట్టణం మొత్తం రద్దీగా మారుతుంది. అంగడితో ఒక్కరోజే కోట్ల రూపాయల లావాదేవీలు జరుగుతాయి. ఇంత టి ప్రాధాన్యత ఉన్న హుస్నాబాద్ అంగడి ఆదాయానికి కొందరు గండికొట్టడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏటా అంగడి వేలం ఆదాయం పెరగాల్సింది పోయి తగ్గుతున్నది. అధికారుల నిర్లక్ష్యంతో అంగడి ప్రాంతం లో సరైన సౌకర్యాలు కల్పించకపోవడం, టెండర్లలో లాభాపేక్షకే ప్రాధాన్యం ఇవ్వడంతో మున్సిపల్ ఆదాయానికి గండిపడుతున్నదనే ఆరోపణలు ఉన్నాయి. 1977లో రూ.9వేల వేలంతో ప్రారంభం హుస్నాబాద్ పట్టణంలో మొదట గాంధీ విగ్ర హం వద్ద 1953లో అంగడి ప్రారంభమైంది. దీనికి 1977లో తొలిసారి వేలం నిర్వహించగా, రూ.9వేల ఆదాయం వచ్చిందని పట్టణ సీనియర్ సిటిజన్స్ చెబుతున్నారు. పట్టణం మున్సిపాలిటీగా రూపాంతరం చెందిన తర్వాత రూ. 60 లక్షల ఆదాయం వచ్చింది. అనంతరం ఏటా వేలం ధర పెరుగుతూ వచ్చిందే తప్పా తగ్గలేదు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి వేసిన వేలంలో కాంట్రాక్టర్లు రూ. 1,20,26,000లకు అంగడిని దక్కించుకున్నా రు. గతేడాది 2025-26 ఆర్థిక సంవత్సరంలో కేవలం రూ. 92,20,667లకు మాత్ర మే వేలం జరిగింది. సుమారు రూ.28 లక్షల ఆదాయం తగ్గింది. మున్సిపల్ అధికారులు, కాంట్రాక్టర్లు, పాలకవర్గం కుమ్మక్కై వేలాన్ని కుదించారనే విమర్శలు ఉన్నాయి. సౌకర్యాలు కరువు హుస్నాబాద్ పట్టణం వ్యాపార, వాణిజ్య రం గంలో దూసుకుపోతున్నది. అందుకు అనుగుణంగా అంగడి ప్రాంతంలో సౌకర్యాలు కల్పిం చి, ఏటా ఆదాయాన్ని పెంచుకోవాల్సిన అధికారులు అలా చేయడం లేదనే విమర్శలు ఉన్నా యి. దీంతో చుట్టుపక్కల ప్రాంతాల్లో చిన్నచిన్న అంగళు వెలుస్తున్నాయి. దీంతో హుస్నాబాద్ అంగడికి ప్రాధాన్యం తగ్గుతోంది. అంగడిలో ఇప్పటికీ పశువులకు నీళ్లు పెట్టేందుకు నీటి సౌకర్యం లేకపోవడం గమనార్హం. కేవలం ఒక రేకులషెడ్డు వేసి అధికారులు చేతు లు దులుపుకొన్నారు. పశువులకు నీటి తొట్లు, నీడ కోసం ఏర్పాట్లు చేయడం, అంగడికి వచ్చే వారికి తాగునీటి సౌకర్యం కల్పించడంలో అధికారులు విఫలమయ్యారు. కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యం అంగడి వేలం దక్కించుకు న్న కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తు న్నారు. పశువు అమ్మినా, కొన్నా రూ.250 ఫీజు వసూలు చేయాల్సి ఉండగా, ఒక్కో వారం రూ.300ల నుంచి రూ. 400లు వరకు ఫీజు వసూలు చేస్తున్నారు. గొర్రె, మేకకు రూ. 200లకు బదులు అదనంగా ఫీజు వసూలు చేస్తున్నారు. కూరగాయల విక్రయదా రులు, హోటళ్లు, చేతి వృత్తుల వారి నుంచి అధికంగా ఫీజు వసూలు చేయ డంతో అంగడికి వచ్చేందుకు వ్యాపారులు వెనుకంజ వేస్తున్నారు. అంగడి ప్రాంతంలో సౌకర్యాలు కల్పిం చి, ఏటా ఆదాయాన్ని పెంచుకోవాల్సిన అధికారులు అలా చేయడం లేదనే విమర్శలు ఉన్నా యి. దీంతో చుట్టుపక్కల ప్రాంతాల్లో చిన్నచిన్న అంగళ్లు వెలుస్తున్నాయి. దీంతో హుస్నాబాద్ అంగడికి ప్రాధాన్యం తగ్గుతోంది. అంగడిలో ఇప్పటికీ పశువులకు నీళ్లు పెట్టేందుకు నీటి సౌకర్యం లేకపోవడం గమనార్హం. కేవలం ఒక రేకులషెడ్డు వేసి అధికారులు చేతు లు దులుపుకొన్నారు. పశువులకు నీటి తొట్లు, నీడ కోసం ఏర్పాట్లు చేయడం, అంగడికి వచ్చే వారికి తాగునీటి సౌకర్యం కల్పించడంలో అధికారులు విఫలమయ్యారు. కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యం అంగడి వేలం దక్కించుకు న్న కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తు న్నారు. రూ.కోటి దాటిస్తారా? కుమ్మక్కవుతారా? రూ.9వేలతో ప్రారంభమైన హుస్నాబాద్ వార సంత(అంగడి) దినదినాభివృద్ధి చెంది రూ.కోటి దాటే వరకు వచ్చింది. కానీ, కొందరి నిర్లక్ష్యంతో గతేడాది కేవలం రూ.92లక్షలకే పరిమితమైంది. ఈ ఆర్థిక సంవత్సరానికి ఈనెల 18న అంగడి వేలం వేసేందుకు అధికారులు ప్రకటన విడుదల చేశారు. 2024-25ఆర్థిక సంవత్సరంలో రూ.1.20కోట్లు దాటిన వేలం ఈ ఆర్థిక సంవత్సరంలోనూ దాటుతుందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. 2025-26 సంవత్సరంలో మాదిరిగానే కాంట్రాక్టర్లతో కుమ్మక్కై అంగడి వేలాన్ని రూ.కోటి లోపు పూర్తి చేస్తారా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఒకవేళ 2026-27లో రూ. కోటి లోపే వేలం పూర్తి చేస్తే అది పాలకవర్గం, అధికారులు, కాంట్రాక్టర్ల కుమ్మక్కుతోనే జరుగుతుందని ప్రతిపక్ష పార్టీ నాయకులు ఆరోపిస్తున్నారు.

# యుద్ధాలను శాసిస్తున్న కార్పొరేట్లు



పల్లె వెలుగు

అంతర్జాతీయ హంతక, ప్రపంచ విధ్వంసక దేశాలుగా అమెరికా, ఇజ్రాయెల్ స్వైర విహారం చేస్తున్నాయి. అందుకు కారణం అక్కడి ప్రజలు కాదు. ఆ దేశాల బడా కార్పొరేట్లే. వాళ్లు అలా తయారు కావడానికి కారణం.. వాళ్ల మధ్య పోగుబడ్డ సంపద గుట్టలే. సంపద ఎరువు లాంటిది. ఎరువును పొలమంతటా వెదజల్లితే పాడిపంటలు పెంపొందిస్తుంది. అంతర్జాతీయ హంతక, ప్రపంచ విధ్వంసక దేశాలుగా అమెరికా, ఇజ్రాయెల్ స్వైర విహారం చేస్తున్నాయి. అందుకు కారణం అక్కడి ప్రజలు కాదు. ఆ దేశాల బడా కార్పొరేట్లే. వాళ్లు అలా తయారు కావడానికి కారణం.. వాళ్ల మధ్య పోగుబడ్డ సంపద గుట్టలే. సంపద ఎరువు లాంటిది. ఎరువును పొలమంతటా వెదజల్లితే పాడిపంటలు పెంపొందిస్తుంది. అదే ఎరువును కుప్పగా పోస్తే కుళ్లిపోయి కంపుగొడుతూ అందరినీ రోగాలపాలు చేస్తుంది. అలాగే సంపద సమాజం అంతటా చెలామణి అవుతుంటే ప్రజలందరి క్షేమాభివృద్ధిని పెంపొందిస్తుంది. అదే సంపద కొద్దిమంది కార్పొరేట్ల వద్ద పోగుబడితే దాంతో వాళ్లు ఆ దేశ ప్రజలకే కాదు, ప్రపంచ మానవాళికి విధ్వంసకారులవుతారు.ఉనేడు ఇజ్రాయెల్, అమెరికా దేశాలు మానవాళిపై కొనసాగిస్తున్న దారుణ మారణకాండే అందుకు ప్రత్యక్ష సాక్ష్యం. శవాలెక్కడున్నా వెళ్లడం, అడ్డొచ్చిన వాటిని నెట్టేసి, శవాలను పీక్కుతినటం రాబందుల స్వభావం. సంపద వనరులు ఎక్కడున్నా అక్కడికి వెళ్లడం, అడ్డొచ్చిన ప్రభుత్వాలను కూల్చి, సంపదను దోచుకోవడం బడా కార్పొరేట్ల స్వభావం. అలా దోచుకున్న ధనరాసులతో అమెరికానే కాదు, నేడు ప్రపంచాన్నే శాసిస్తున్నారు. ముఖ్యంగా అమెరికన్ ఆయుధ, ఆయిల్ బడా కార్పొరేట్లు. వాళ్ల దృష్టిలో తమను వేగంగా గమ్యానికి చేర్చే ఖరీదైన వాహనం అమెరికా ప్రభుత్వం. తాము చెప్పిన దిశగా ఆ వాహనం నడిపే డ్రైవర్ అమెరికా అధ్యక్షుడు. వాషింగ్టన్, అబ్రహం లింకన్, కెన్నెడీ వంటి మానవీయనేతలు తప్ప–రిపబ్లికన్, డెమొక్రాట్ పార్టీ ఏదైనా ట్రంప్, బైడెన్, బుష్ వగైరాలు అందరూ సదరు కార్పొరేట్ల రిమోట్లే. కార్పొరేట్ల కోసం అమెరికా అధ్యక్షుడు విధిగా నిర్వర్తించాల్సిన కర్తవ్యాలు రెండు. ఒకటి వాళ్ల ఆయుధాలను అమ్మిపెట్టడం. రెండోది వాళ్లకు చౌకగా చమురును సమీకరించి పెట్టడం.అందుకే తరచుగా రెండు దేశాల మధ్య యుద్ధాన్ని సృష్టించి ఆ రెండు దేశాలకు అమెరికా ఆయుధాలు అమ్ముతుంటుంది. ఉదాహరణకు గతంలో పాక్‌ను భారత్‌పైకి ఉసిగొల్పి రెండు దేశాలకు అమెరికా ఆయుధాలు అమ్మడం తెలిసిందే. ప్రపంచ చమురులో 2/3 వంతు అరబ్ దేశాల్లోనే లభిస్తుంది. అందుకే ఆ దేశాల నుంచి తమకు చౌకగా చమురును అందించే నియంతలనైనా కాపాడుతూ తమ చమురు దోపిడీకి అడ్డుపడే ప్రజాప్రభుత్వాలను కూల్చుతుంటుంది అమెరికా. అంతేకాదు అమెరికా కన్నా చౌకగా చమరు అమ్మే ఇరాన్, రష్యాల నుంచి ఆయిల్ కొనకూడదని భారత్‌తోపాటు తమ మిత్ర దేశాలను శాసిస్తుంది. ఇరాన్‌పై ఇజ్రాయెల్‌ను, రష్యాపై ఉక్రెయిన్‌ను యుద్ధానికి ప్రేరేపించి, ఉక్రెయిన్, ఇజ్రాయెల్‌కు భారీగా ఆయుధాలమ్మింది అమెరికా. అలా తమ ఆయిల్, ఆయుధ వ్యాపారుల ధనప్రవాహాన్ని చల్లార్చుతున్నాడు ట్రంప్. అరబ్ దేశాల ప్రవేశానికి ముఖద్వారంలా ఉన్నది ఇజ్రాయెల్. అందుకే అక్కడ మిగిలిన పాలస్తీనీయుల్ని కూడా పారగొట్టి పాలస్తీనా అంతటినీ గ్రేటర్ ఇజ్రాయెల్‌గా విస్తరింపజేయటం, తమకు బొత్తిగా కొరుకుడు పడని ఇరాన్‌ను అణచివేయటం ద్వారా తమ చమురు దోపిడీకి ఎదురు ఉండదన్న దురాలోచనతోనే పాలస్తీనా, ఇరాన్ మధ్య విధ్వంసానికి నెతన్యాహూ, ట్రంప్‌ను ప్రోత్సహిస్తున్నది సదరు కార్పొరేట్లే. విదేశీ వనరుల దోపిడీ కోసం ఆదేశంపై తమ సైనిక చర్యకు అమెరికా పెట్టిన ముద్దుపేరు మానవతా జోక్యపు హక్కు. ప్రజలపై ప్రభుత్వాలు చేసే దమనకాండ నుంచి వాళ్లను కాపాడేందుకు సదరు దేశాల్లో మానవతాజోక్యం చేసుకునే హక్కు అంతర్జాతీయ సమాజానికి ఉన్నది అని అంటున్నది అమెరికా. ఒక దేశపు అంతర్గత వ్యవహారాల్లో మరొకదేశం జోక్యం చేసుకోకూడదు అని ఐక్యరాజ్య సమితి హక్కుల పత్రంలోని ఆర్టికల్–42 స్పష్టీకరిస్తుంది. అమెరికా ప్రతిపాదించిన మానవతా జోక్యపు హక్కును 14-02-2009న ఇరాక్‌లో అమెరికా జోక్యాన్ని తిరస్కరిస్తూ తీర్మానించింది భద్రతా మండలి. 17-03-2011న లిబియాలో అమెరికా జోక్యాన్ని కూడా తిరస్కరించింది. అయినా సరే ఇరాక్, లిబియాలపై ఏకపక్షంగా దాడి చేసి సద్దాం హుస్సేన్, కల్నల్ గడాఫీలను క్రూరంగా హతమార్చింది అమెరికా. వెనెజువెలాపై దాడి చేసి నికోలస్ మదురోను బంధించి తమ వెంట తీసుకెళ్లింది. ఇపుడు ఇజ్రాయెల్‌తో కలిసి ఇరాన్‌పై బాంబుల వర్షం కురిపించి, ఖమేనీతో సహా పలువురు కీలక నేతలు, విద్యార్థులు సహా వేలాదిమంది ప్రజలను హతమార్చింది అమెరికా. ఇలా ఇజ్రాయెల్, అమెరికాను అణ్వస్త్రాలకు మించిన విధ్వంసకారులుగా రూపొందించింది ఆ దేశాల బడా కార్పొరేట్లు, వారి వద్ద పోగుబడ్డ ధనరాశులే. అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమని అనుకొంటున్న మన భారత్‌లోనూ నెహ్రూగానీ, తదనంతర కాంగ్రెస్, వాజ్‌పేయి, తదనంతర బీజేపీ కూడా దేశ సంపదనంతా కార్పొరేట్ల వద్ద పోగుబెడుతున్నాయ్. ఐదు దశాబ్దాల్లో కార్పొరేట్లను భారత కుబేరులుగా కాంగ్రెస్ మారిస్తే, కేవలం దశాబ్ద పాలనతో వారిని ప్రపంచ కుబేరులుగా ఎదిగేందుకు దోహదపడింది బీజేపీ. వాళ్లను ఇలాగే బలిపిస్తే అమెరికన్ కార్పొరేట్లలా భారత కార్పొరేట్లు కూడా భారతీయులకే కాదు, ప్రపంచానికే పీడకుల్లా రూపొందుతారని అనడంలో సందేహం లేదు. బడా కార్పొరేట్ల రిమోట్‌గా మన పాలు మారిపోతాన్నది చేదు నిజం. బహుశా ఈ ప్రమాదాన్ని గుర్తించే కాబోలు, భారతదేశానికి కాంగ్రెస్, బీజేపీలకు ప్రత్యామ్నాయంగా ప్రాంతీయ పార్టీలు కూటమిగా ఏర్పడటం అవశ్యం అని గత ఎన్నికల సందర్భంగా ప్రకటించారు కేసీఆర్. ఈ పరిస్థితుల్లో కమ్యూనిస్టు పార్టీలు కూడా ఈ దిశగా దృష్టి సారించాల్సిన సమయం ఆసన్నమైనది. మనది వ్యవసాయాధారిత దేశం కనుక వ్యవసాయాభివృద్ధికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలి. విద్య, వైద్యరంగాల పట్ల ప్రభుత్వ బాధ్యత, ప్రాధాన్యత పెంపొందించాలి. ప్రైవేటు సంస్థలకు దీటుగా ప్రభుత్వరంగ సంస్థలన్నింటినీ బలోపేతం చేయాలి. సంపద వికేంద్రీకరణ ద్వారా ఆర్థిక అసమానతలను తగ్గిస్తూ క్రమంగా పేదరిక రహిత దేశంగా భారత్‌ను రూపొందించటం. తద్వారా రాష్ట్రాలను, దేశాన్ని ప్రగతిపథాన పరుగెత్తించటం అనే మ్యానిఫెస్టో ప్రాతిపదికన వామపక్షాలతో సహా కలిసొచ్చే ప్రాంతీయ పార్టీలన్నీ ప్రపంచంలోనే వేగవంతంగా తెలంగాణ రాష్ట్రాభివృద్ధిని సాధించిన రాజనీతిజ్ఞుడు, నిరంతర అధ్యయనశీలి అయిన కేసీఆర్ సారథ్యాన కూటమిగా ఏర్పడటం దేశ క్షేమాభివృద్ధి సాధనకు అవశ్యమన్నది సామాజిక శ్రేయోభిలాషుల ఆకాంక్ష. అయినా సరే ఇరాక్, లిబియాలపై ఏకపక్షంగా దాడి చేసి సద్దాం హుస్సేన్, కల్నల్ గడాఫీలను క్రూరంగా హతమార్చింది అమెరికా. వెనెజువెలాపై దాడి చేసి నికోలస్ మదురోను బంధించి తమ వెంట తీసుకెళ్లింది. ఇపుడు ఇజ్రాయెల్‌తో కలిసి ఇరాన్‌పై బాంబుల వర్షం కురిపించి, ఖమేనీతో సహా పలువురు కీలక నేతలు, విద్యార్థులు సహా వేలాదిమంది ప్రజలను హతమార్చింది అమెరికా. ఇలా ఇజ్రాయెల్, అమెరికాను అణ్వస్త్రాలకు మించిన విధ్వంసకారులుగా రూపొందించింది ఆ దేశాల బడా కార్పొరేట్లు, వారి వద్ద పోగుబడ్డ ధనరాశులే. అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమని అనుకొంటున్న మన భారత్‌లోనూ నెహ్రూగానీ, తదనంతర కాంగ్రెస్, వాజ్‌పేయి, తదనంతర బీజేపీ కూడా దేశ సంపదనంతా కార్పొరేట్ల వద్ద పోగుబెడుతున్నాయ్. ఐదు దశాబ్దాల్లో కార్పొరేట్లను భారత కుబేరులుగా కాంగ్రెస్ మారిస్తే, కేవలం దశాబ్ద పాలనతో వారిని ప్రపంచ కుబేరులుగా ఎదిగేందుకు దోహదపడింది బీజేపీ. వాళ్లను ఇలాగే బలిపిస్తే అమెరికన్ కార్పొరేట్లలా భారత కార్పొరేట్లు కూడా భారతీయులకే కాదు, ప్రపంచానికే పీడకుల్లా రూపొందుతారని అనడంలో సందేహం లేదు. బడా కార్పొరేట్ల రిమోట్‌గా మన పాలు మారిపోతాన్నది చేదు నిజం. బహుశా ఈ ప్రమాదాన్ని గుర్తించే కాబోలు, భారతదేశానికి కాంగ్రెస్, బీజేపీలకు ప్రత్యామ్నాయంగా ప్రాంతీయ పార్టీలు కూటమిగా ఏర్పడటం అవశ్యం అని గత ఎన్నికల సందర్భంగా ప్రకటించారు కేసీఆర్. ఈ పరిస్థితుల్లో కమ్యూనిస్టు పార్టీలు కూడా ఈ దిశగా దృష్టి సారించాల్సిన సమయం ఆసన్నమైనది. మనది వ్యవసాయాధారిత దేశం కనుక వ్యవసాయాభివృద్ధికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలి. విద్య, వైద్యరంగాల పట్ల ప్రభుత్వ బాధ్యత, ప్రాధాన్యత పెంపొందించాలి. ప్రైవేటు సంస్థలకు దీటుగా ప్రభుత్వరంగ సంస్థలన్నింటినీ బలోపేతం చేయాలి. సంపద వికేంద్రీకరణ ద్వారా ఆర్థిక అసమానతలను తగ్గిస్తూ క్రమంగా పేదరిక రహిత దేశంగా భారత్‌ను రూపొందించటం. తద్వారా రాష్ట్రాలను, దేశాన్ని ప్రగతిపథాన పరుగెత్తించటం అనే మ్యానిఫెస్టో ప్రాతిపదికన వామపక్షాలతో సహా కలిసొచ్చే ప్రాంతీయ పార్టీలన్నీ ప్రపంచంలోనే వేగవంతంగా తెలంగాణ రాష్ట్రాభివృద్ధిని సాధించిన రాజనీతిజ్ఞుడు, నిరంతర అధ్యయనశీలి అయిన కేసీఆర్ సారథ్యాన కూటమిగా ఏర్పడటం దేశ క్షేమాభివృద్ధి సాధనకు అవశ్యమన్నది సామాజిక శ్రేయోభిలాషుల ఆకాంక్ష.

# ఈద్గా మైదానంలో సామూహిక ప్రార్థనలు

కొల్లాపూర్‌లో రంజాన్ ప్రార్థనలు. మానవతా విలువలకు రంజాన్ ప్రతీక. ముస్లింల సంక్షేమానికి హామీ.. మంత్రి జూపల్లి కృష్ణారావు పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని కొల్లాపూర్ పట్టణంలోని ఈద్గా మైదానంలో జరిగిన సామూహిక ప్రార్థనల్లో మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పండుగ సందర్భంగా ప్రాంతంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. రంజాన్ మాసం క్రమశిక్షణ, నిష్ట, దాతృత్వం, మానవతా విలువలకు ప్రతీకగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఉపవాస దీక్షల ద్వారా మనస్సు పవిత్రం అవుతుందని, సమాజంలో పరస్పర గౌరవం, సౌభ్రాతృత్వం మరింత పెరుగుతుందని అన్నారు. ఈ పండుగ మనుషుల మధ్య ఐక్యతను బలోపేతం చేస్తుందని వివరించారు. ఈ సందర్భంగా ప్రతి కుటుంబంలో సంతోషం నెలకొనాలని, అల్లా ఆశీస్సులు అందరికీ లభించాలని ఆకాంక్షించారు. ముస్లిం సోదర సోదరీమణులు శాంతి, సుభిక్షాలతో జీవించాలని ప్రార్థించారు. పండుగ సందర్భంగా పరస్పరం ప్రేమ, గౌరవం పెంపొందించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పరంగా ముస్లింల సంక్షేమానికి తాను తన వంతు సహకారం అందిస్తానని మంత్రి హామీ



ఇచ్చారు. మైనారిటీల అభివృద్ధి కోసం ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతే లక్ష్యమని స్పష్టం చేశారు. మొత్తంగా రంజాన్ వేడుకలు కొల్లాపూర్‌లో ఐక్యత, సామరస్యానికి ప్రతీకగా నిలిచాయి. నేత పాల్గొనడం పండుగకు మరింత ప్రత్యేకతను తీసుకువచ్చింది.

## కరీంనగర్‌లో విషాదం.. ఎస్సై ఆత్మహత్య



భార్య మరణం తర్వాత తీవ్ర మనస్తాపం. అత్తగారింట్లో ఉరివేసుకుని బలవన్మరణం. అనాథలైన ఇద్దరు చిన్నారులు. కరీంనగర్ జిల్లాలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. భార్య మరణం తర్వాత తీవ్ర మనస్తాపానికి గురైన పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఆయన, ఇల్లంతకుంట మండలం సీతంపేటలోని తన అత్తగారింట్లో ఉరివేసుకుని ప్రాణాలు తీసుకోవడం స్థానికంగా విషాదాన్ని మరింత పెంచింది. వివరాల ప్రకారం, సీతంపేటకు చెందిన దివ్యతో చంద్రశేఖర్‌కు 2016లో వివాహమైంది. ఈ దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. కొంతకాలంగా కడుపునొప్పితో బాధపడుతున్న దివ్య, ఈ నెల 18న గన్నేరు పువ్వులు, ఆకులు మిక్సీలో వేసుకుని తాగింది. అనంతరం ఈ విషయం తన తల్లిదండ్రులకు ఫోన్‌లో చెప్పడంతో, కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను హైదరాబాద్‌లోని ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ ఆమె ప్రాణాలు కోల్పోయింది. దివ్య మరణం తర్వాత పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారాయి. ఆమె మరణానికి చంద్రశేఖరే కారణమని ఆరోపిస్తూ అంత్యక్రియల సమయంలో గ్రామస్తులు ఆయనపై దాడికి యత్నించారు. ఈ సమయంలో దివ్య తండ్రి జోక్యం చేసుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకురావడం గమనార్హం. ఈ పరిణామాలు చంద్రశేఖర్‌ను మరింత మానసికంగా కుంగదీసినట్లు తెలుస్తోంది. ఈ సంఘటనలతో తీవ్ర వేదనకు గురైన చంద్రశేఖర్, కొద్ది రోజుల వ్యవధిలోనే ఆత్మహత్యకు పాల్పడ్డాడు. భార్య మరణం, ఆ తర్వాత వచ్చిన ఆరోపణలు, సామాజిక ఒత్తిడి కలిపి ఆయనను ఈ తీవ్ర నిర్ణయానికి దారి తీసినట్లు స్థానికులు భావిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ ఘటనతో రెండు చిన్నారులు తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మిగిలారు. గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. వరుసగా జరిగిన ఈ ఘటనలు స్థానికులను కలచివేస్తుండగా, కుటుంబానికి ప్రభుత్వం తగిన సహాయం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.

ఈద్గా వద్ద ప్రార్థనలు



ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు. సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం. మైనారిటీలకు భారీ బడ్జెట్ కేటాయింపు. ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రత్యేక సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా ఈద్గా వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని ముస్లిం సోదరులతో కలిసి పండుగ శుభాకాంక్షలు పంచుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. పండుగ వాతావరణంలో సామరస్యాన్ని ప్రతిబింబించేలా ఆయన సందర్శన కొనసాగింది. ఈ సందర్భంగా ముస్లిం సమాజంతో సన్నిహితంగా మెలుగుతూ వారి సమస్యలు, అవసరాలను తెలుసుకునే ప్రయత్నం చేశారని తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని, అందులో భాగంగా మైనారిటీల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని స్పష్టం చేశారు. రిజర్వేషన్ల ఆలోచనను కొనసాగిస్తూ ముస్లింల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సమాన అవకాశాల కల్పన ద్వారా మైనారిటీలను ముందుకు తీసుకెళ్లడం పండుగ సందర్భంలో ఇచ్చిన ఈ సందేశం ముస్లిం సమాజంలో సానుకూల స్పందనను కలిగించింది. ప్రభుత్వం ముస్లింల సంక్షేమానికి కట్టుబడి ఉందని మరోసారి మంత్రి స్పష్టం చేశారు. తాజా బడ్జెట్‌లో మైనారిటీల అభివృద్ధి కోసం భారీగా నిధులు కేటాయించినట్లు వెల్లడించారు. రూ.3,500 కోట్లను ప్రత్యేకంగా కేటాయించడం ద్వారా విద్య, ఉపాధి, ఆర్థిక అభివృద్ధి రంగాల్లో పురోగతి సాధించాలనే లక్ష్యాన్ని ఉంచుకున్నట్లు తెలిపారు. దివంగత వైఎస్సార్ ప్రవేశపెట్టిన 4 శాతం రిజర్వేషన్ల ఆలోచనను కొనసాగిస్తూ ముస్లింల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సమాన అవకాశాల కల్పన ద్వారా మైనారిటీలను ముందుకు తీసుకెళ్లడం ప్రభుత్వ ధ్యేయమని వివరించారు. మొత్తంగా రంజాన్ పండుగ సందర్భంగా ఇచ్చిన ఈ సందేశం సామరస్యానికి ప్రతీకగా నిలుస్తోంది. అన్ని వర్గాల ప్రజలు కలిసి సంతోషంగా జీవించే సమాజాన్ని నిర్మించాలనే సంకల్పాన్ని ప్రభుత్వం కొనసాగిస్తుందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు

**ఈద్గాల్లో ప్రత్యేక నమాజ్ చేసిన ముస్లిం సోదరులు**





శుభాకాంక్షలు తెలిపిన నేతలు. రంజాన్ వేడుకలను శనివారం జిల్లా కేంద్రంలో ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని భాషనాయక్ తండా వద్ద ఈద్గాలో ప్రత్యేక నమాజ్ చేశారు. ఈ సందర్భంగా మత పెద్ద అత్తర్ మౌలానా ప్రత్యేక రంజాన్ నమాజ్ సందేశాన్ని అందించారు. ఈద్గా వద్ద మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, ఎఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్ ,మాజీ రాజ్యసభ సభ్యులు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్, ఆకుల లవకుశ, డీఎస్పీ ప్రసన్న కుమార్‌లు ముస్లీం సోదరులకు అలాయ్ బలాయ్ ఇచ్చి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యాపేటలో మత సామరస్యంగా పండుగలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవడం హర్షనీయమన్నారు. 13వ వార్డు కౌన్సిలర్ భూక్య కౌసల్య, యువ నాయకులు మహేష్ ఆధ్వర్యంలో ఈద్గా వద్ద అన్ని ఏర్పాట్లు చేసి ప్రత్యేక దృష్టిని సారించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు సయ్యద్ సలీం, అధ్యక్షులు కరీం, మత పెద్దలు ఆసీఫ్ ఖలీల్, జాకీర్, ఫయాజ్, అబ్రార్, అస్రార్ మండీ, నిజాముద్దిన్, రి యాజ్, ఫక్రు, షాహెద్ మౌలానా, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫి ఉల్లా, కౌన్సిలర్‌లు తన్వీర్, తాహెర్, షేక్ జహీర్, మన్సూర్ బి, విజయ్ కుమార్, రాజేష్ రెడ్డి, భూక్య కౌసల్య, నాయకులు మొరిశెట్టి లక్షాది, అంజద్ అలీ, అబ్దుల్ రహీం, చాంద్ పాష, భారీ ఖాన్, భాష, జలీల్, అమీద్ ఖాన్, అయూబ్ ఖాన్, మస్తాన్, డాక్టర్ భాయ్, కరీం, ఫరూక్, జావిద్, ఆయా పార్టీల నాయకులు, పట్టణ ప్రముఖులు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈద్గాలను సందర్శించిన పోలీస్ కమిషనర్

**భద్రతా ఏర్పాట్లపై సమీక్ష**

**బొక్కలగడ్డ, పోతన నగర్ ఈద్గాల్లో తనిఖీలు**



పల్లె వెలుగు

రంజాన్ ప్రార్థనలకు కట్టుదిట్టమైన భద్రత. క్షేత్ర స్థాయిలో అధికారులతో సమీక్ష రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ఈద్గాలను సందర్శించి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. హన్మకొండలోని బొక్కలగడ్డ, పోతన నగర్ ఈద్గాల్లో జరిగిన ప్రత్యేక ప్రార్థనల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ స్థానిక అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలనలు నిర్వహించారు. భక్తుల రాకపోకలు, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లు వంటి అంశాలను సమగ్రంగా పరిశీలిస్తూ అవసరమైన సూచనలు చేశారు. ప్రార్థనలు సజావుగా జరిగేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. పోలీస్ అధికారులు ముందస్తు ప్రణాళికతో భద్రతా చర్యలు చేపట్టినట్లు వివరించారు. ముఖ్యంగా ఈద్గాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించడంతో కార్యక్రమం ప్రశాంతంగా కొనసాగింది. ఈ తనిఖీల్లో స్థానిక ఏఎస్పీ శుభం, ఏసీపీ నర్సింహారావు తదితర పోలీస్ అధికారులు పాల్గొన్నారు. భద్రతా ఏర్పాట్లను సమీక్షిస్తూ అవసరమైన మార్గదర్శకాలు ఇచ్చారు. ప్రజల సహకారం కూడా ఎంతో కీలకమని పేర్కొన్నారు. మొత్తంగా రంజాన్ పర్వదినం సందర్భంగా వరంగల్ నగరంలో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా అమలు కావడంతో వేడుకలు ప్రశాంతంగా జరుగుతున్నాయని పోలీసులు తెలిపారు.

# నది పేరు చెప్పి తీరం అమ్ముకుంటున్నారు

పల్లె వెలుగు

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న మూసీ నది సుందరీకరణ ప్రాజెక్టు తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నది ప్రక్షాళన పేరిట తీరం అమ్మకానికి సర్కార్ ప్రణాళికలు రచిస్తున్నదని నిపుణులు ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న మూసీ నది సుందరీకరణ ప్రాజెక్టు తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నది ప్రక్షాళన పేరిట తీరం అమ్మకానికి సర్కార్ ప్రణాళికలు రచిస్తున్నదని నిపుణులు ఆరోపిస్తున్నారు.

సాధారణంగా నది తీరాలలోని భూమి వినియోగమార్పిడి, కాంక్రీట్ నిర్మాణాల వల్ల ఆర్థిక అభివృద్ధి సాధిస్తామని చెప్పడం సరైన విధానం కాదు. నదులు కలిగిన నగరాల్లో మురుగునీటి వ్యవస్థ దశాబ్దాల క్రితమే నిర్మితమై ఉన్నది. సంస్థాగతమైన పరిపాలన, రవాణా, మౌలిక సదుపాయాలు కూడా అభివృద్ధి చెంది ఉన్నాయి. ఇప్పుడు నది ప్రక్షాళన, పర్యావరణ పరిరక్షణ, ఆర్థిక వృద్ధి పేరుతో ప్రభుత్వం తెరపైకి తీసుకొస్తున్న ప్రణాళికల ఆంతర్యాలేమిటి అన్నది ప్రశ్నార్థకంగా మారింది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టును ప్రతిష్ఠాత్మకంగా ప్రకటించుకుంటూ తెరపైకి తెచ్చింది. వేల కోట్ల రూపాయల అంచనా వ్యయంతో కూడిన ప్రాజెక్టుతో మూసీకి పునరుజ్జీవం కల్పిస్తామని చెప్తున్నది. కానీ ఇప్పుడు ఈ ప్రాజెక్ట్ వివాదంలో చిక్కుకున్నది. మూసీ తీర ప్రాంతాల్లోని ప్రజలను నిర్వాసితులు చేయడం, ప్రాజెక్టు వ్యయాన్ని భారీగా పెంచడం ఇందుకు కారణం. ఇటీవల మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్–(ఎంఆర్‌డీసీఎల్) ఇచ్చిన ప్రజెంటేషన్ ప్రకారం చూస్తే ఈ ప్రాజెక్టులో కొత్తదనం ఏమీ కనిపించడంలేదు. గండిపేట్–లంగర్‌హౌజ్ కారిడార్ నుంచి తూర్పు–పశ్చిమ రహదారి, గాంధీ సరోవర్ రూపకల్పన, నదీతీరం సుందరీకరణ వరకు ఇవన్నీ గతంలో 1998 నాటి నుంచి ప్రచారంలో ఉన్న ప్రభుత్వాల ప్రతిపాదనలను పోలి ఉన్నాయి. ఇది కొత్త ప్రాజెక్ట్ కాదనేది ప్రధానమైన విషయం. ఇక మారింది ఏంటంటే కేవలం ప్రాజెక్ట్ వ్యయం, కన్సల్టెంట్ కంపెనీ మాత్రమే. ఎంఆర్‌డీసీఎల్ ప్రజెంటేషన్ ప్రకారం కన్సల్టెంట్ కంపెనీ ఫీజు రూ.160 కోట్లు. మరి ఇంత ఫీజు తీసుకున్న కన్సల్టెంట్ కంపెనీ కొత్త ఆలోచనలు ఏమైనా చేసిందా? కొత్త ప్రతిపాదనలు ఏమైనా రూపొందించిందా అంటే అదీ లేదు. ఒకప్పటి పాలకులు తెరపైకి తీసుకొచ్చి వాయిదా వేసిన అదే ప్రాజెక్టును వ్యయం పెంచి మళ్లీ ఖరీదైన ప్యాకేజీగా రూపకల్పన చేశారని స్పష్టమవుతున్నది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రజెంటేషన్‌లో కొన్ని నిరర్థకమైన వాదనలు, అసత్యాలు గమనించవచ్చు.

ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వాలు నగరాలు, అక్కడి నదుల తీరాల వల్ల ఆర్థిక కేంద్రాలుగా అభివృద్ధి చెందాయని చెప్పడం నిరాధారం. వాస్తవాలను గమనిస్తే ఈ వాదన నిలబడదు. కానీ ఇదే అంశాన్ని ప్రజెంటేషన్‌లో ప్రభుత్వం నొక్కి చెప్తూ వచ్చింది. భూమి వినియోగ మార్పిడి, నదీ గర్భంలో కాంక్రీట్ నిర్మాణాలు చేపట్టడం సంపదను సృష్టించే నమూనాగా చూడకూడదు. భూమి విలువ పెంపు, మెరుగైన రవాణా సదుపాయాల కల్పన, ఉద్యోగ కల్పన వికేంద్రీకరణ, వాణిజ్యపరంగా స్థలాలు అందుబాటులో ఉంచే విధానాలు, సమాజంలోని అందరినీ భాగస్వాములు చేయడం, పట్టణ సమగ్ర అభివృద్ధి ప్రణాళికల ద్వారా మాత్రమే నిజమైన ఆర్థిక వృద్ధి సాధ్యమవుతుంది. కానీ ప్రభుత్వం ఇచ్చిన ప్రజెంటేషన్‌లో ఇవేమీ కనిపించడంలేదు. పైగా ప్రభుత్వం ప్రస్తావించిన నగరాల జాబితా చూసినా ఎంపిక చేసిన కొన్నింటిని ప్రస్తావించినట్టుగా గమనించవచ్చు. పోనీ ఆయా నదీతీరాల్లో జరిగిన అభివృద్ధిగా చెప్తున్న నమూనా తీరుతెన్నులను పరిశీలించినా కాంగ్రెస్ సర్కార్ వాదన అసంబద్ధమే అనే విషయం స్పష్టమవుతుంది. ప్రజెంటేషన్‌లో పేర్కొన్న సియోల్‌లోని చియాంగ్‌గ్యేచియాన్ తీరం. ఇది పంపింగ్ చేసిన నీరు ప్రవహించే ఒక కాంక్రీట్ చానల్. దీని నిర్వహణ భారం కూడా చాలా అధికం అనే విమర్శలు ఉన్నాయి. పర్యావరణపరంగా ఇదొక డొల్ల ప్రాజెక్టు అని కొరియన్ సంస్థలు తమ అధ్యయనంలో పేర్కొన్నాయి. అంతేకాకుండా ఇలాంటి ప్రాజెక్టులు చేపట్టిన నగరాల్లో అంతకు దశాబ్దాలకు ముందే మురుగునీటి పారుదల, సంస్థాగతమైన పరిపాలన, రవాణా వ్యవస్థలు అభివృద్ధి చెంది ఉన్నాయి. అక్కడ నదీ తీర అభివృద్ధి అనేది చివరగా చేపట్టిన ప్రాజెక్టే తప్ప, మొదటగా చేపట్టిన ప్రాజెక్టు కాదు. హైదరాబాద్ విషయానికి వస్తే ఈ క్రమానికి ప్రభుత్వం తిరోగమనంలో వెళు తున్న ట్టుగా కనిపిస్తున్నది. ప్రాజెక్ట్ పూర్తయితే ఇలా ఉంటుంది అంటూ ప్రభుత్వం చెప్తున్నది కానీ, వాటిని ఎలా నిర్వహిస్తారు? అందుకోసం రూపొందించే వ్యవస్థలు ఏంటి? నిర్వహణ వ్యయం ఎంతో చెప్పడంలేదు. గోదావరి నీటిని తరలించి మూసీలోకి వదులుతామని ప్రభుత్వం చెప్తున్నది. మురుగునీటి సమస్యను పరిష్కరించకుండా శుద్ధ జలాలను నదిలో నింపడం ద్వారా సమస్య పరిష్కారం కాదు. హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ అండ్ సీవరేజ్ బోర్డ్ అంచనా ప్రకారం 2051 వరకు 62 ఎస్టీపీలు అవసరం. కానీ ప్రభుత్వ ప్రణాళికలో స్పష్టతలేదు. మురుగునీటిపై స్పష్టత ఇవ్వకుండా నదీతీరాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పడంలో అర్థంలేదు. కానీ మొదటిదశ ప్రాజెక్టుకు రూ.6,500–7,000 కోట్ల వ్యయం అవుతుందని ప్రభుత్వ వర్గాల అంచనా. ప్రభుత్వం చెప్తున్న ప్రజెంటేషన్ ద్వారా మనకు ఒక విషయం స్పష్టంగా అర్థమవుతున్నది. హైదరాబాద్ పరిధిలోని 55 కిలోమీటర్ల పొడవైన నదీతీర అభివృద్ధి ద్వారా లాభాలు కలుగుతాయని ప్రభుత్వం పదేపదే చెప్పుకొస్తున్నది. కానీ ఎవరికి లాభాలు కలుగుతాయి? అనేది ప్రశ్న. దీనికి సమాధానం బహిరంగ రహస్యమే. ఇక మూసీ ప్రాజెక్టులో భాగంగా జీవో ఆర్టీ నంబర్ 921 ద్వారా ప్రభుత్వం 46 కాలనీలను తొలగించాలని భావిస్తున్నది. అంతేకాకుండా ఇండ్లను కూల్చడం, ప్రజలను అక్కడి నుంచి తరలించడం కోసం సోషల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ కూడా చేపట్టకూడదని నిర్ణయించింది. అప్పుల భారంతో ఉన్న ఒక రాష్ట్ర ప్రభుత్వం నదీతీర అభివృద్ధి ద్వారా అక్కడి భూముల విలువ పెంచుతామని చెప్పినా అది పర్యావరణ పరిరక్షణ, ఆర్థిక అభివృద్ధిగా పరిగణనలోకి తీసుకునే పరిస్థితి ఉండదు. మూసీ ప్రాజెక్టులో ప్రధానమైన అంశమైన మురుగునీటి వ్యవస్థ. ఈ విషయాన్ని ప్రజెంటేషన్‌లో బహిర్గత పర్చకపోవడం ప్రజలను మోసం చేయడమే అవుతుంది. నగరంలో ఉత్పత్తయ్యే మురుగునీటిని శు ద్ధి చేయకుండా మూసీలోకి వదిలితే నది ప్రక్షాళన జరగదు అని ఎంఆర్‌డీసీఎల్ ఎండీ ప్రకటించారు. కానీ ఆ తర్వాత చెప్పిన విషయాలు మాత్రం అందుకు విరుద్ధంగా ఉన్నాయి. జీహెచ్ఎంసీ పరిధిలో 675 చదరపు కిలోమీటర్ల పరిధిలో 54 నాలాలు ఉన్నాయి. 30 కిలో మీటర్ల పరిధిలోనే 51 నాలాలు నదిలో కలుస్తున్నాయి. నగరంలో ఉత్పత్తయ్యే మురుగు నీటిలో సుమారు 94శాతం మూసీలోకి వెళ్తున్నది. ఈ నాలాలు మొత్తం మూసీకి అనుసంధానమై ఉన్నాయి. ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న మొదటిదశ గండిపేట్–లంగర్‌హౌజ్ కారిడార్‌కు పరిమితం కాలేదు. కానీ ప్రభుత్వం స్పష్టతనివ్వడంలేదు. సాధారణంగా ఎవరైనా ఇంజినీర్ అడిగే మొదటి ప్రశ్నలు ఇలా ఉంటాయి. ప్రస్తుతం నగరంలో ఎంత మురుగునీరు ఉత్పత్తి అవుతున్నది? భవిష్యత్తులో అంటే 2040–50 వరకు ఎంత పెరుగుతుందని భావిస్తున్నారు? ఆ మురుగు నీరు ఎక్కడికి వెళ్లాలి? అనే విషయాలు చర్చించలేదు. నాగోల్ నుంచి గౌరెల్లి వరకు మురుగునీటి ప్రవాహానికి సరైన వ్యవస్థ లేదు. గృహ వ్యర్థజలాలు, మురుగునీరు నాలాల్లోకి వెళ్తుంది. ప్రస్తుతం మురుగునీటి శుద్ధి ప్లాంట్లు అంబర్‌పేట్, నాగోల్, అత్తాపూర్‌ల్లో ఉన్నాయి. ఇవి ప్రభుత్వం చెప్తున్న మొదటిదశ కారిడార్‌కు చాలా దూరంలో ఉన్నాయి. గోదావరి నీటిని తరలించి మూసీలోకి వదులుతామని ప్రభుత్వం చెప్తున్నది. మురుగునీటి సమస్యను పరిష్కరించకుండా శుద్ధ జలాలను నదిలో నింపడం ద్వారా సమస్య పరిష్కారం కాదు. హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ అండ్ సీవరేజ్ బోర్డ్ అంచనా ప్రకారం 2051 వరకు 62 ఎస్టీపీలు అవసరం. కానీ ప్రభుత్వ ప్రణాళికలో స్పష్టతలేదు. మురుగునీటిపై స్పష్టత ఇవ్వకుండా నదీతీరాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పడంలో అర్థంలేదు. కానీ మొదటిదశ ప్రాజెక్టుకు రూ.6,500 కోట్లు–7,000 కోట్ల వ్యయం అవుతుందని ప్రభుత్వ వర్గాల అంచనా. అంతర్జాతీయంగా నదీతీరాల అభివృద్ధి ప్రాజెక్టులు విజయవంతమైన చోట వాళ్లు నిర్మాణ, నిర్వహణ వ్యయాల గురించి మొదటి నుంచే స్పష్టత కలిగి ఉన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం చెప్తున్న ప్రాజెక్టులో ఖర్చు లు, ఆదాయ వనరుల పూర్తి వివరాలు లేవు. కేవలం 21 కిలో మీటర్ల పరిధిలో కాకుండా మూసీ బేసిన్ మొత్తంపై అధికారం కలిగి ఉండేలా ప్రభుత్వం చట్టబద్ధమైన అథారిటీని ఏర్పాటు చేయాలి. ఒక్క ఇంటిని తొలగించాలన్నా మెరుగైన పునరావాస ప్యాకేజీ ఇవ్వాలి. ఇది కూడా చట్టబద్ధంగా ఉండాలి. జీవో, ఆదేశాలతో కాదు. మురుగు నీటిపై అంచనా, ప్రాజెక్ట్ నిర్మాణ, నిర్వహణ ఖర్చులపై స్పష్టత ఇవ్వాలి. దశల వారీ ప్రణాళికలను ప్రజల ముందు పెట్టాలి. కాంక్రీట్ నిర్మాణాలను పర్యావరణ పునరుద్ధరణగా చూపించే ప్రయత్నాలను మానుకోవాలి.మూసీలోకి వదులుతామని ప్రభుత్వం చెప్తున్నది. మురుగునీటి సమస్యను పరిష్కరించకుండా శుద్ధ జలాలను నదిలో నింపడం ద్వారా సమస్య పరిష్కారం కాదు. హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ అండ్ సీవరేజ్ బోర్డ్ అంచనా ప్రకారం 2051 వరకు 62 ఎస్టీపీలు అవసరం. కానీ ప్రభుత్వ ప్రణాళికలో స్పష్టతలేదు. మురుగునీటిపై స్పష్టత ఇవ్వకుండా నదీతీరాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పడంలో అర్థంలేదు. కానీ



మొదటిదశ ప్రాజెక్టుకు రూ.6,500–7,000 కోట్ల వ్యయం అవుతుందని ప్రభుత్వ వర్గాల అంచనా. ప్రభుత్వం చెప్తున్న ప్రజెంటేషన్ ద్వారా మనకు ఒక విషయం స్పష్టంగా అర్థమవుతున్నది. హైదరాబాద్ పరిధిలోని 55 కిలోమీటర్ల పొడవైన నదీతీర అభివృద్ధి ద్వారా లాభాలు కలుగుతాయని ప్రభుత్వం పదేపదే చెప్పుకొస్తున్నది. కానీ ఎవరికి లాభాలు కలుగుతాయి? అనేది ప్రశ్న. దీనికి సమాధానం బహిరంగ రహస్యమే. ఇక మూసీ ప్రాజెక్టులో భాగంగా జీవో ఆర్టీ నంబర్ 921 ద్వారా ప్రభుత్వం 46 కాలనీలను తొలగించాలని భావిస్తున్నది. అంతేకాకుండా ఇండ్లను కూల్చడం, ప్రజలను అక్కడి నుంచి తరలించడం కోసం సోషల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ కూడా చేపట్టకూడదని నిర్ణయించింది. అప్పుల భారంతో ఉన్న ఒక రాష్ట్ర ప్రభుత్వం నదీతీర అభివృద్ధి ద్వారా అక్కడి భూముల విలువ పెంచుతామని చెప్పినా అది పర్యావరణ పరిరక్షణ, ఆర్థిక అభివృద్ధిగా పరిగణనలోకి తీసుకునే పరిస్థితి ఉండదు. మూసీ ప్రాజెక్టులో ప్రధానమైన అంశమైన మురుగునీటి వ్యవస్థ. ఈ విషయాన్ని ప్రజెంటేషన్‌లో బహిర్గత పర్చకపోవడం ప్రజలను మోసం చేయడమే అవుతుంది. నగరంలో ఉత్పత్తయ్యే మురుగునీటిని శు ద్ధి చేయకుండా మూసీలోకి వదిలితే నది ప్రక్షాళన జరగదు అని ఎంఆర్‌డీసీఎల్ ఎండీ ప్రకటించారు. కానీ ఆ తర్వాత చెప్పిన విషయాలు మాత్రం అందుకు విరుద్ధంగా ఉన్నాయి. జీహెచ్ఎంసీ పరిధిలో 675 చదరపు కిలోమీటర్ల పరిధిలో 54 నాలాలు ఉన్నాయి. 30 కిలో మీటర్ల పరిధిలోనే 51 నాలాలు నదిలో కలుస్తున్నాయి. నగరంలో ఉత్పత్తయ్యే మురుగు నీటిలో సుమారు 94శాతం మూసీలోకి వెళ్తున్నది. ఈ నాలాలు మొత్తం మూసీకి అనుసంధానమై ఉన్నాయి. ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న మొదటిదశ గండిపేట్–లంగర్‌హౌజ్ కారిడార్‌కు పరిమితం కాలేదు. కానీ ప్రభుత్వం స్పష్టతనివ్వడంలేదు. సాధారణంగా ఎవరైనా ఇంజినీర్ అడిగే మొదటి ప్రశ్నలు ఇలా ఉంటాయి. ప్రస్తుతం నగరంలో ఎంత మురుగునీరు ఉత్పత్తి అవుతున్నది? భవిష్యత్తులో అంటే 2040–50 వరకు ఎంత పెరుగుతుందని భావిస్తున్నారు? ఆ మురుగు నీరు ఎక్కడికి వెళ్లాలి? అనే విషయాలు చర్చించలేదు. నాగోల్ నుంచి గౌరెల్లి వరకు మురుగునీటి ప్రవాహానికి సరైన వ్యవస్థ లేదు. గృహ వ్యర్థజలాలు, మురుగునీరు నాలాల్లోకి వెళ్తుంది. ప్రస్తుతం మురుగునీటి శుద్ధి ప్లాంట్లు అంబర్‌పేట్, నాగోల్, అత్తాపూర్‌ల్లో ఉన్నాయి. ఇవి ప్రభుత్వం చెప్తున్న మొదటిదశ కారిడార్‌కు చాలా దూరంలో ఉన్నాయి. గోదావరి నీటిని తరలించి మూసీలోకి వదులుతామని ప్రభుత్వం చెప్తున్నది. మురుగునీటి సమస్యను పరిష్కరించకుండా శుద్ధ జలాలను నదిలో నింపడం ద్వారా సమస్య పరిష్కారం కాదు. హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ అండ్ సీవరేజ్ బోర్డ్ అంచనా ప్రకారం 2051 వరకు 62 ఎస్టీపీలు అవసరం. కానీ ప్రభుత్వ ప్రణాళికలో స్పష్టతలేదు. మురుగునీటిపై స్పష్టత ఇవ్వకుండా నదీతీరాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పడంలో అర్థంలేదు. కానీ మొదటిదశ ప్రాజెక్టుకు రూ.6,500 కోట్లు–7,000 కోట్ల వ్యయం అవుతుందని ప్రభుత్వ వర్గాల అంచనా. అంతర్జాతీయంగా నదీతీరాల అభివృద్ధి ప్రాజెక్టులు విజయవంతమైన చోట వాళ్లు నిర్మాణ, నిర్వహణ వ్యయాల గురించి మొదటి నుంచే స్పష్టత కలిగి ఉన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం చెప్తున్న ప్రాజెక్టులో ఖర్చు లు, ఆదాయ వనరుల పూర్తి వివరాలు లేవు. కేవలం 21 కిలో మీటర్ల పరిధిలో కాకుండా మూసీ బేసిన్ మొత్తంపై అధికారం కలిగి ఉండేలా ప్రభుత్వం చట్టబద్ధమైన అథారిటీని ఏర్పాటు చేయాలి. ఒక్క ఇంటిని తొలగించాలన్నా మెరుగైన పునరావాస ప్యాకేజీ ఇవ్వాలి. ఇది కూడా చట్టబద్ధంగా ఉండాలి. దీని నిర్వహణ భారం కూడా చాలా అధికం అనే విమర్శలు ఉన్నాయి. పర్యావరణపరంగా ఇదొక డొల్ల ప్రాజెక్టు అని కొరియన్ సంస్థలు తమ అధ్యయనంలో పేర్కొన్నాయి. అంతేకాకుండా ఇలాంటి ప్రాజెక్టులు చేపట్టిన నగరాల్లో అంతకు జీవో, ఆదేశాలతో కాదు. మురుగు నీటిపై అంచనా, ప్రాజెక్ట్ నిర్మాణ, నిర్వహణ ఖర్చులపై స్పష్టత ఇవ్వాలి. దశల వారీ ప్రణాళికలను ప్రజల ముందు పెట్టాలి. కాంక్రీట్ నిర్మాణాలను పర్యావరణ పునరుద్ధరణగా చూపించే ప్రయత్నాలను మానుకోవాలి.

పల్లె వెలుగు

ఆదివారం 22/03/2026

# తెలంగాణ మోడల్‌కు విఘాతం

పల్లె వెలుగు

రాష్ట్రం ఏర్పడిన 2014 సమయంలో తెలంగాణ ఎదుర్కొన్న ప్రధాన సమస్యలు స్పష్టంగా కనిపించేవి. సాగునీటి కొరత, మౌలిక వసతుల లోపం, ఉపాధి అవకాశాల కొరత, వ్యవసాయ సంక్షోభం. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు ఆ సమస్యలకు పరిష్కారాలను చూపేలా రూపుదిద్దుకున్నాయి. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత మొదటి దశలో కనిపించిన అభివృద్ధి నమూనా దేశవ్యాప్తంగా చర్చకు వచ్చింది. 'సంపద పెంచుదాం ప్రజలకు పంచుదాం' అనే నినాదంతో ప్రారంభమైన పాలన ప్రజా కేంద్రక ఆర్థిక విధానానికి ఒక కొత్త దిశను సూచించింది. ఈ విధానంలో ముఖ్య లక్ష్యం- సంపద సృష్టి మాత్రమే కాకుండా, ఆ సంపదను సమాజంలోని వివిధ వర్గాల మధ్య పంచడం. రాష్ట్రం ఏర్పడిన 2014 సమయంలో తెలంగాణ ఎదుర్కొన్న ప్రధాన సమస్యలు స్పష్టంగా కనిపించేవి. సాగునీటి కొరత, మౌలిక వసతుల లోపం, ఉపాధి అవకాశాల కొరత, వ్యవసాయ సంక్షోభం. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు ఆ సమస్యలకు పరిష్కారాలను చూపేలా రూపుదిద్దుకున్నాయి. చెరువుల పునరుద్ధరణ, సాగునీటి ప్రాజెక్టులు, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి, రైతులకు పెట్టుబడి సాయం, సామాజిక భద్రత వంటి పథకాలు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో కొత్త చైతన్యాన్ని తీసుకువచ్చాయి. ఈ మార్పు ఆర్థిక గణాంకాల్లో కూడా ప్రతిఫలించింది. 2014లో సుమారు రూ.5 లక్షల కోట్లుగా ఉన్న తెలంగాణ స్థూల రాష్ట్ర ఉత్పత్తి (జీఎస్‌డీపీ) 2023-24 నాటికి రూ.15.2 లక్షల కోట్లకు పైగా పెరిగింది. రాష్ట్ర తలసరి ఆదాయం కూడా జాతీయ సగటును మించిపోయి సుమారు రూ.3.87 లక్షలకు చేరింది. దేశంలో వేగంగా ఎదిగిన రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటిగా నిలిచింది. వ్యవసాయ రంగంలో కూడా గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయి. వరి ఉత్పత్తి కొన్ని ఏండ్లలోనే గణనీయంగా పెరిగింది. భూగర్భ జలాల స్థాయులు మెరుగయ్యాయి. చెరువుల పునరుద్ధరణతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఒక స్థిరత్వం ఏర్పడింది. ఉపాధి విషయంలో కూడా ప్రభుత్వం సుమారు 1.61 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసింది. మరో దశలో 70 వేల సంఖ్యలో నియామక ప్రక్రియలు ప్రారంభమయ్యాయి. ఈ పరిణామాల నేపథ్యంలో ఒకప్పుడు దేశవ్యాప్తంగా ప్రచారం పొందిన 'గుజరాత్ మాడల్' అనే నీటి బుడగను దాటి 'తెలంగాణ మాడల్' అనే అభివృద్ధి నమూనా చర్చకు వచ్చింది. ఈ నమూనాలో ముఖ్య లక్షణం ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధిని సాధించడం. 'తెలంగాణ మాడల్' లోని ముఖ్యమైన స్కీమ్ కేంద్రంతో పాటు ఇతర రాష్ట్రాలు ఆచరించే స్థాయిలో తెలంగాణ ప్రతిభను చూపింది కేసీఆర్ సారథ్యంలోనే. ఈ అభివృద్ధి విధానంలో మరో ముఖ్య అంశం ప్రభుత్వ రంగ సంస్థలకు ఇచ్చిన ప్రాధాన్యం. దేశవ్యాప్తంగా ప్రైవేటీకరణ పెరుగుతున్న సమయంలో కూడా తెలంగాణలో ప్రభుత్వ రంగ సంస్థలను అభివృద్ధి భాగస్వాములుగా ఉపయోగించే ప్రయత్నం జరిగింది. బీఎచ్ఈఎల్, నాబార్డ్, ఎల్ఐసీ, రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్, పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్, సింగరేణి వంటి సంస్థలు రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషించాయి. ప్రభుత్వ రవాణా సంస్థ అయిన టీఎస్ఆర్టీసీని కూడా కొత్త రంగాల్లోకి విస్తరించారు. ప్రయత్నం జరిగింది. కార్గో సేవలు ప్రారంభించడం ద్వారా సంస్థకు కొత్త ఆదాయ మార్గాలను సృష్టించారు. అదే విధంగా దేశంలో పెరుగుతున్న వంటనూనె దిగుమతులను తగ్గించాలనే లక్ష్యంతో ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించడం, సిద్దిపేటలో ప్రభుత్వమే ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ పెట్టడం అది పూర్తయి ప్రారంభానికి సిద్ధంగా ఉండటం మన ప్రత్యక్ష అనుభవాలు. అయితే ఇటీవల కాలంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై కొన్ని ప్రశ్నలు తలెత్తుతున్నాయి. రెండేండ్లుగా పరిపాలనలో స్పష్టత లేకపోవడం, నిర్ణయాల్లో సమన్వయం లోపించడం, ఆర్థిక వనరుల వినియోగంపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అర్హతకు మించిన అప్పులు చేయడం, చేసిన అప్పులతో ఉత్పాదకత వైపు నడిచి రాష్ట్ర ఆదాయాన్ని మెరుగుపరచుకోలేకపోవటం. ప్రజల భాగస్వామ్యంతో ముందుకు సాగిన డిస్ట్రిబ్యూటివ్ ఎకానమీ క్రమంగా డిస్టర్బ్ ఎకానమీగా మారే ప్రమాదం ఉన్నదనే ఆందోళన వ్యక్తమవుతున్నది. గత దశాబ్దంలో ఏర్పడిన బలమైన ఆర్థిక పునాది కారణంగా వ్యవస్థ ఇప్పటికీ నిలబడుతున్నప్పటికీ, సరైన విధాన నిర్ణయాలు లేకపోతే దీని ప్రభావం



భవిష్యత్తులో స్పష్టంగా కనిపించే అవకాశం ఉన్నదని ఆర్థిక నిపుణులు చెప్తున్నారు. ఇంకొక ఆసక్తికర అంశం- డబ్బుల్లేవు అనే వాదన. ప్రభుత్వ వర్గాల నుంచి తరచుగా ఈ మాట వినిపిస్తున్నప్పటికీ, అదే సమయంలో ప్రజలకు ఉపయోగకరం కాని భారీ స్థాయి సమ్మిట్లు, స్టార్ హోటళ్లలో జరిగే అధికారిక సమావేశాలు కూడా కనిపిస్తున్నాయి. ప్రభుత్వానికి ఇప్పటికే అంతర్జాతీయ స్థాయి సమావేశ వేదికలు ఉండగా వాటిని వాడకుండా బయట ఖర్చులు చేయడం ఆర్థిక క్రమశిక్షణకు అనుగుణమా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. దావత్‌లకు ఉపయోగపడే ప్రజా భవన్ ప్రభుత్వ కార్యక్రమాలకు ఉపయోగపడదా ?నీటి వనరుల విషయంలో కూడా ఇదే పరిస్థితి కనిపిస్తున్నది. ఒకప్పుడు చెరువుల పునరుద్ధరణను విమర్శించినవారే ఇప్పుడు హైదరాబాద్‌లో నీటి కొరత గురించి మాట్లాడుతున్నారు. ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా పెరుగుతున్నదనే చర్చ జరుగుతున్నది. 2019 నుంచి 2023 మధ్య సమయానికి చెరువులు నింపడం వల్ల భూగర్భ జలాలు పెరిగి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడిన విషయం కూడా గుర్తు చేసుకోవాల్సిందే. తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణ ఆరంభ సమయంలో మొదలైన ప్రజా భాగస్వామ్య ఆర్థిక విధానం రాష్ట్రాన్ని ముందుకు నడిపించింది. కానీ కాంగ్రెస్ పాలకుల అవగాహన లోపం, పరిపాలనలో గందరగోళం, ఆర్థిక దూరదృష్టి లేకపోవడం వల్ల అదే వ్యవస్థ దెబ్బతింటున్నది. తెలంగాణ అభివృద్ధి ప్రయాణం కొనసాగాలంటే స్పష్టమైన విధానాలు, ఆర్థిక క్రమశిక్షణ, ప్రజల భాగస్వామ్యం అవసరం. లేకపోతే ఒకప్పుడు చర్చకు వచ్చిన అభివృద్ధి నమూనా క్రమంగా బలహీనపడే ప్రమాదం ఉన్నది, ఇప్పు డు జరుగుతున్నది అదే. గత రెండేండ్లలో రాష్ట్ర ఆదాయాన్ని పెంచుకునే మార్గాల అన్వేషణ శూ న్యం. పైగా వ్యక్తిగత ద్వేషంతో ఫెయిల్యూర్ మాడల్స్‌ను ప్రజలపై రుద్దే ప్రయత్నం జరుగుతున్నది. మానవ మనుగడకు కీలకమైన నీటి విషయంలో అసంధర్భ, అవాస్తవ విమర్శలతో 'కాస్ట్ బెనిఫిట్ అనాలసిస్' అనే తలతిక్క మాటలతో సమాజాన్ని తప్పుదోవ పట్టించిన వారే ఇప్పుడు హక్కుగా దక్కాల్సిన విద్యపై కూడా 'కాస్ట్ బెనిఫిట్ అనాలసిస్‌లు' మొదలు పెట్టారు. అదే మూసీ సుందరీకరణలో ఈ కాస్ట్ బెనిఫిట్ అనాలిసిస్ అంశంపై నోర్లు మెదపడం లేదు. ఇప్పటికైనా ఆలోచించాల్సింది ఒకటే.. తెలంగాణ ముందుకు వెళ్లాలా? లేక వెనక్కి వెళ్లే దిశలో అడుగులు వేస్తున్నట్టే సాగిపోవాలా? ప్రజలు అర్థం చేసుకోవాలి. ప్రజల అనుభవంలో నుంచి ఆలోచన రావాలి. ఉత్ప్రేరకపు మాటలు, దూషణలు, మనుషుల వ్యక్తిగత స్వార్థాల కోసం అల్లిన కట్టుకథలు, పిట్టకథలకు లొంగిపోతే ఇప్పుడు గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల పట్ల, రైతుల పట్ల నిత్యం జరుగుతున్న నిర్లక్ష్యపు ఘటనలు ఇతర వర్గాలకు పాకే ప్రమాదం ఎంతో దూరంలో లేదు. తెలంగాణను డిస్టర్బ్ కానివ్వొద్దు. డిస్ట్రక్షన్‌ను ఎదిరిద్దాం. ప్రజల భాగస్వామ్యంతో ముందుకు సాగిన డిస్ట్రిబ్యూటివ్ ఎకానమీ క్రమంగా డిస్టర్బ్ ఎకానమీగా మారే ప్రమాదం ఉన్నదనే ఆందోళన వ్యక్తమవుతున్నది. గత దశాబ్దంలో ఏర్పడిన బలమైన ఆర్థిక పునాది కారణంగా వ్యవస్థ ఇప్పటికీ నిలబడుతున్నప్పటికీ, సరైన విధాన నిర్ణయాలు లేకపోతే దీని ప్రభావం భవిష్యత్తులో స్పష్టంగా కనిపించే అవకాశం ఉన్నదని ఆర్థిక నిపుణులు చెప్తున్నారు. ఇంకొక ఆసక్తికర అంశం- డబ్బుల్లేవు అనే వాదన. ప్రభుత్వ వర్గాల నుంచి తరచుగా ఈ మాట వినిపిస్తున్నప్పటికీ, అదే సమయంలో ప్రజలకు ఉపయోగకరం కాని భారీ స్థాయి సమ్మిట్లు, స్టార్ హోటళ్లలో జరిగే అధికారిక సమావేశాలు కూడా కనిపిస్తున్నాయి. ప్రభుత్వానికి ఇప్పటికే అంతర్జాతీయ స్థాయి సమావేశ వేదికలు ఉండగా వాటిని వాడకుండా బయట ఖర్చులు చేయడం ఆర్థిక క్రమశిక్షణకు అనుగుణమా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. దావత్‌లకు ఉపయోగపడే ప్రజా

భవన్ ప్రభుత్వ కార్యక్రమాలకు ఉపయోగపడదా ?నీటి వనరుల విషయంలో కూడా ఇదే పరిస్థితి కనిపిస్తున్నది. ఒకప్పుడు చెరువుల పునరుద్ధరణను విమర్శించినవారే ఇప్పుడు హైదరాబాద్‌లో నీటి కొరత గురించి మాట్లాడుతున్నారు. ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా పెరుగుతున్నదనే చర్చ జరుగుతున్నది. 2019 నుంచి 2023 మధ్య సమయానికి చెరువులు నింపడం వల్ల భూగర్భ జలాలు పెరిగి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడిన విషయం కూడా గుర్తు చేసుకోవాల్సిందే. తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణ ఆరంభ సమయంలో మొదలైన ప్రజా భాగస్వామ్య ఆర్థిక విధానం రాష్ట్రాన్ని ముందుకు నడిపించింది. కానీ కాంగ్రెస్ పాలకుల అవగాహన లోపం, పరిపాలనలో గందరగోళం, ఆర్థిక దూరదృష్టి లేకపోవడం వల్ల అదే వ్యవస్థ దెబ్బతింటున్నది. తెలంగాణ అభివృద్ధి ప్రయాణం కొనసాగాలంటే స్పష్టమైన విధానాలు, ఆర్థిక క్రమశిక్షణ, ప్రజల భాగస్వామ్యం అవసరం. లేకపోతే ఒకప్పుడు చర్చకు వచ్చిన అభివృద్ధి నమూనా క్రమంగా బలహీనపడే ప్రమాదం ఉన్నది, ఇప్పు డు జరుగుతున్నది అదే. గత రెండేండ్లలో రాష్ట్ర ఆదాయాన్ని పెంచుకునే మార్గాల అన్వేషణ శూ న్యం. పైగా వ్యక్తిగత ద్వేషంతో ఫెయిల్యూర్ మాడల్స్‌ను ప్రజలపై రుద్దే ప్రయత్నం జరుగుతున్నది. మానవ మనుగడకు కీలకమైన నీటి విషయంలో అసంధర్భ, అవాస్తవ విమర్శలతో 'కాస్ట్ బెనిఫిట్ అనాలసిస్' అనే తలతిక్క మాటలతో సమాజాన్ని తప్పుదోవ పట్టించిన వారే ఇప్పుడు హక్కుగా దక్కాల్సిన విద్యపై కూడా 'కాస్ట్ బెనిఫిట్ అనాలసిస్‌లు' మొదలు పెట్టారు. అదే మూసీ సుందరీకరణలో ఈ కాస్ట్ బెనిఫిట్ అనాలిసిస్ అంశంపై నోర్లు మెదపడం లేదు. ఇప్పటికైనా ఆలోచించాల్సింది ఒకటే.. తెలంగాణ ముందుకు వెళ్లాలా? లేక వెనక్కి వెళ్లే దిశలో అడుగులు వేస్తున్నట్టే సాగిపోవాలా? ప్రజలు అర్థం చేసుకోవాలి. ప్రజల అనుభవంలో నుంచి ఆలోచన రావాలి. ఉత్ప్రేరకపు మాటలు, దూషణలు, మనుషుల వ్యక్తిగత స్వార్థాల కోసం అల్లిన కట్టుకథలు, పిట్టకథలకు లొంగిపోతే ఇప్పుడు గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల పట్ల, రైతుల పట్ల నిత్యం జరుగుతున్న నిర్లక్ష్యపు ఘటనలు ఇతర వర్గాలకు పాకే ప్రమాదం ఎంతో దూరంలో లేదు. తెలంగాణను డిస్టర్బ్ కానివ్వొద్దు. డిస్ట్రక్షన్‌ను ఎదిరిద్దాం. ఒకప్పుడు చెరువుల పునరుద్ధరణను విమర్శించినవారే ఇప్పుడు హైదరాబాద్‌లో నీటి కొరత గురించి మాట్లాడుతున్నారు. ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా పెరుగుతున్నదనే చర్చ జరుగుతున్నది. 2019 నుంచి 2023 మధ్య సమయానికి చెరువులు నింపడం వల్ల భూగర్భ జలాలు పెరిగి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడిన విషయం కూడా గుర్తు చేసుకోవాల్సిందే. తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణ ఆరంభ సమయంలో మొదలైన ప్రజా భాగస్వామ్య ఆర్థిక విధానం రాష్ట్రాన్ని ముందుకు నడిపించింది. కానీ కాంగ్రెస్ పాలకుల అవగాహన లోపం, పరిపాలనలో గందరగోళం, ఆర్థిక దూరదృష్టి లేకపోవడం వల్ల అదే వ్యవస్థ దెబ్బతింటున్నది. తెలంగాణ అభివృద్ధి ప్రయాణం కొనసాగాలంటే స్పష్టమైన విధానాలు, ఆర్థిక క్రమశిక్షణ, ప్రజల భాగస్వామ్యం అవసరం. లేకపోతే ఒకప్పుడు చర్చకు వచ్చిన అభివృద్ధి నమూనా క్రమంగా బలహీనపడే ప్రమాదం ఉన్నది, ఇప్పు డు జరుగుతున్నది అదే. గత రెండేండ్లలో రాష్ట్ర ఆదాయాన్ని పెంచుకునే మార్గాల అన్వేషణ శూ న్యం. పైగా వ్యక్తిగత ద్వేషంతో ఫెయిల్యూర్ మాడల్స్‌ను ప్రజలపై రుద్దే ప్రయత్నం జరుగుతున్నది. మానవ మనుగడకు కీలకమైన నీటి విషయంలో అసంధర్భ, అవాస్తవ విమర్శలతో 'కాస్ట్ బెనిఫిట్ అనాలసిస్' అనే తలతిక్క మాటలతో సమాజాన్ని తప్పుదోవ పట్టించిన వారే ఇప్పుడు హక్కుగా దక్కాల్సిన విద్యపై కూడా 'కాస్ట్ బెనిఫిట్ అనాలసిస్‌లు' మొదలు పెట్టారు. అదే మూసీ సుందరీకరణలో ఈ కాస్ట్ బెనిఫిట్ అనాలిసిస్ అంశంపై నోర్లు మెదపడం లేదు. ఇప్పటికైనా ఆలోచించాల్సింది ఒకటే.. తెలంగాణ ముందుకు వెళ్లాలా? లేక వెనక్కి వెళ్లే దిశలో అడుగులు వేస్తున్నట్టే సాగిపోవాలా? ప్రజలు అర్థం చేసుకోవాలి. ప్రజల అనుభవంలో నుంచి ఆలోచన రావాలి. ఉత్ప్రేరకపు మాటలు, దూషణలు, మనుషుల వ్యక్తిగత స్వార్థాల కోసం అల్లిన కట్టుకథలు, పిట్టకథలకు లొంగిపోతే ఇప్పుడు గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల పట్ల, రైతుల పట్ల నిత్యం జరుగుతున్న నిర్లక్ష్యపు ఘటనలు ఇతర వర్గాలకు పాకే ప్రమాదం ఎంతో దూరంలో లేదు. తెలంగాణను డిస్టర్బ్ కానివ్వొద్దు. డిస్ట్రక్షన్‌ను ఎదిరిద్దాం.

## వరంగల్‌లో ఆలయ అభివృద్ధి

**బీటీ ఫ్లోరింగ్ పనులకు శ్రీకారం**
**రూ.29.70 లక్షలతో పనులు ప్రారంభం**
**భక్తులకు మెరుగైన సౌకర్యాల లక్ష్యం**
**మౌలిక వసతుల అభివృద్ధికి చర్యలు**
**మంత్రి కొండా సురేఖ**



పల్లె వెలుగు

గ్రేటర్ వరంగల్ పరిధిలోని 19వ డివిజన్‌లో ఉన్న శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు మంత్రి కొండా సురేఖ. బల్దియా సాధారణ నిధులతో రూ.29.70 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న బీటీ ఫ్లోరింగ్ నిర్మాణ పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఆలయ ప్రాంగణంలో సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడం ద్వారా భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దర్శనం చేసుకునేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. మౌలిక వసతుల అభివృద్ధి ద్వారా ఆలయాన్ని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని సంకల్పం వ్యక్తం చేశారు. భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పనులు వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఆలయ పరిసరాలను శుభ్రంగా, సౌకర్యవంతంగా ఉంచడం కూడా ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధి పనులు ప్రారంభం కావడంతో భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ పనులు పూర్తయితే భక్తులకు మరింత సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. మొత్తంగా ఈ ప్రాజెక్ట్ ద్వారా ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య పెరగడంతో పాటు, ప్రాంతీయ అభివృద్ధికి కూడా దోహదం చేస్తుందని అధికారులు భావిస్తున్నారు.

## బీజేపీ కీలక సమావేశం.. జీహెచ్‌ఎంసీపై ఫోకస్

**- రాష్ట్ర అధ్యక్షుడి నేతృత్వంలో సమావేశం**
**- జిల్లా, డివిజన్ నాయకులతో చర్చలు**
**- ఎన్నికల వ్యూహాలపై దృష్టి**



పల్లె వెలుగు

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు అధ్యక్షతన జీహెచ్‌ఎంసీ పరిధిలోని 9 జిల్లాల అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు మరియు ముఖ్య నాయకులతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ బలోపేతం, భవిష్యత్ వ్యూహాలు, సంస్థాగత నిర్మాణంపై విస్తృతంగా చర్చించినట్లు సమాచారం. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి అభయ్ పాటిల్, సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, మెదక్ ఎంపీ రఘునందన్ రావు తదితర ప్రముఖ నాయకులు హాజరయ్యారు. రాష్ట్ర స్థాయి నాయకత్వంతో పాటు వివిధ మోర్చాల అధ్యక్షులు, జిల్లా, డివిజన్ స్థాయి పదాధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో పార్టీ బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలుస్తోంది. బూత్ స్థాయి నుంచి పార్టీ నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయడం, ప్రజల్లో పార్టీ ప్రభావాన్ని పెంచడం వంటి అంశాలపై నాయకులకు దిశానిర్దేశం చేశారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్లు సమాచారం. పార్టీ కార్యకర్తలు ప్రజలతో మమేకమై పని చేయాలని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకత్వం సూచించింది. సమన్వయంతో పనిచేస్తే పార్టీ మరింత బలపడుతుందని పేర్కొన్నారు. స్థానిక సమస్యలను గుర్తించి వాటిపై పోరాటాలు చేపట్టాలని సూచించారు. మొత్తంగా ఈ సమావేశం బీజేపీ సంస్థాగత బలాన్ని పెంపొందించడంలో కీలకంగా నిలిచింది. జీహెచ్‌ఎంసీ పరిధిలో పార్టీ ప్రభావాన్ని విస్తరించేందుకు నాయకత్వం తీసుకున్న నిర్ణయాలు భవిష్యత్ రాజకీయాల్లో ప్రభావం చూపే అవకాశముంది.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com